మోటార్ సైకిల్ కారు ఢీ.. వ్యక్తి దుర్మరణం 3

నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

మిర్యాలగూడలో ఘోర రోడ్డు ప్రమాదం: అంబులెన్స్ డ్రైవర్ మృతి 2

సూర్యాపేట | ఆదివారం | 15-09-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 202 | పేజీలు: 4 | వెల: రూ.1/-

# భారీ వర్షాలకు దెబ్బతిన్న చెరువులు

- కాల్వలకు గండ్లతో భారీగా నష్టం
- కేంద్రానికి నివేదిక అందించాలన్న ఉత్తమ్

హైదరాబాద్,సెప్టెంబర్14(నిజం చెపుతాం

రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న చెరువులు, కాల్వలకు తెలంగాణ నీటిపారుదలశాఖ యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులతోపాటు శాశ్వత పునరుద్ధరణ దిశగా చర్యలు వేగవంతం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 773 చోట్ల కాల్వలు, చెరువులకు గండ్లు పడినట్టు గుర్తించారు. అందులో చిన్న నీటిపారుదల పరిధిలోని చెరువులకు 265 చోట్ల గండ్లు పడగా.. 285 చెరువులు దెబ్బతిన్నాయి. అదే విధంగా భారీ నీటిపారుదలతోపాటు మధ్యతరహా ప్రాజెక్టుల కు చెందిన కాల్వలకు 132 చోట్ల గండ్లు పడగా.. 83 చోట్ల దెబ్బతిన్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామ సమీపంలోని పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన వట్టెం పంప్ హౌస్ లోకి వరదనీరు చేరింది. ఖమ్మం జిల్లాలోనూ వరద ప్రభావంతో భక్త రామదాసు ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ మునిగిపోయి అందులోని పరికరాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. చెరువులు, కాలువలు, పంప్ హౌజ్‌లు, చెక్ డ్యామ్‌ల పునరుద్ధరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 45వ జీవో ద్వారా నిధులు మంజూరు చేసింది. అంచనాల తయారీ, పరిపాలనా అనుమతులు, ఆర్థిక అనుమతుల్లో ఎక్కడా జాప్యం జరగకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డితో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సంప్రదిం పులు జరిపి, నిర్ణీత వ్యవధిలో పునరుద్ధరణ పనులు వేగవంతమయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు నీటిపారుదలశాఖ తెలిపింది. ఖరీఫ్ పంటను కాపాడటంతోపాటు నీటి సరఫరాను కొనసాగించేందుకు చర్యలతోపాటు పూర్తి స్థాయిలో నష్టం అంచనాలను రూపొందించినట్లు వివరించింది.



తాత్కాలిక మరమ్మతులకు రూ.75 కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు రూ.483 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. ఆ అంచనాలతో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి నివేదిక అందించింది. నీటిపారుదల శాఖ పరిధిలో జరిగిన నష్టానికి సాయం అందించాలని కేంద్రాన్ని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భారీ, మధ్య తరహా 94 ప్రాజెక్ట్‌ల్లో నీటినిల్వలు పూర్తి స్థాయి సామర్థ్యానికి చేరుకున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా తాత్కాలిక మరమ్మతులతో పాటు శాశ్వత పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరగాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.



## ఎకెజి భవన్‌కు ఏచూరి భౌతిక కాయం

- దివంగత నేతకు లెఫ్ట్ నేతల నివాళి
- నివాళి అర్పించిన సోనియా తదితర నేతలు

న్యూఢిల్లీ,సెప్టెంబర్14 (నిజం చెపుతాం

కమ్యూనిస్టు యోధుడు సీతారాం ఏచూరి భౌతికకాయాన్ని శనివారం ఉదయం 11 గంటలకు ప్రజల సందర్శనార్థం వసంత్ కుంజ్‌లోని నివాసం నుండి మూడు దశాబ్దాలుగా పని చేసిన పార్టీ కేంద్ర కార్యాలయం ఎకెజి భవన్‌కు తరలించారు. దివంగత నేతకు నివాళులు అర్పించేందుకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు, పార్టీ శ్రేణులు, వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు, మేధావులు, వివిధ వర్గ, సంఘాల నాయకులు, ప్రజా ఉద్యమాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎకెజి భవన్‌కు చేరుకొని సీతారాంకు నివాళులర్పించారు.

కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ, జైరాం రమేష్, అజయ్ మాకెన్, రాజీవ్ శుక్లా తదితరులు నివాళులర్పించారు. ఎన్సీపీ (ఎస్పీ) అధ్యక్షుడు, ప్రముఖ రాజకీయ నాయకుడు శరద్ పవార్ ఏకేజీ భవన్‌కు వచ్చి సీతారాం ఏచూరికి నివాళులర్పించారు.కేరళ, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, అస్సాం, బీహార్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీల సిపిఎం నేతలు సీతారాం ఏచూరి భౌతికకాయానికి నివాళులర్పించారు. మధ్యాహ్నం 3 గంటలకు అక్కడి నుంచి ఎయిమ్స్ వరకు అంతిమ యాత్ర సాగుతుంది.

## హైడ్రా ముమ్మాటికీ చట్టబద్ధ సంస్థనే

- టాస్క్‌ఫోర్స్ తరహాలో అధికారాలు
- త్వరలోనే ఆర్డినెన్స్ కూడా రాబోతోంది
- కమిషనర్ రంగనాథ్ వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబర్14(నిజం చెపుతాం

హైడ్రా చట్టబద్ధతపై కొందరు ప్రశ్నిస్తున్నారు.. ఇది చట్టబద్ధమైనదే. జీవో 99 ద్వారా జులై 19న హైడ్రా ఏర్పాటు చేశారని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. కార్యనిర్వాహక తీర్మానం ద్వారానే ఏర్పాటు చేశారు. దీనికి చట్టబద్ధత కల్పిస్తూ అక్టోబర్ నెల లోపు ఆర్డినెన్స్ రానుంది. విశేష అధికారాలు కూడా రాబోతున్నాయి. 6 వారాల తర్వాత అసెంబ్లీలో హైడ్రా బిల్లు వస్తుంది. మున్సిపాలిటీలు, నీటిపారుదల, రెవెన్యూ శాఖలకు సహకారం అందిస్తాం. గ్రేహౌండ్స్, టాస్క్‌ఫోర్స్ తరహాలో హైడ్రా పనిచేస్తుందని రంగనాథ్ తెలిపారు. హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ అక్టోబర్ లోపు ఆర్డినెన్స్ రాబోతుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంచలన విషయాన్ని వెల్లడించారు. చాలా మంది హైడ్రాపై అనేక అనుమానాలు లేవనెత్తున్నారని, కొంతమంది కోర్టులను సైతం ఆశ్రయించారని.. అలాంటి వారికి త్వరలోనే సమాధానం దొరుకుతుందని రంగనాథ్ చెప్పుకొచ్చారు. తెలంగాణ క్యాబినెట్ ఆమోదంతో హైడ్రాకు విశేషాధికారాలు కల్పిస్తూ ఆర్డినెన్స్ రాబోతున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన క్రెడాయ్ సమావేశంలో కమిషనర్ రంగనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ..' తెలంగాణ ప్రభుత్వం జులై 19న జీవో 99 ద్వారా హైడ్రాను ఏర్పాటు చేసింది. హైడ్రాకు చట్టబద్ధత ఉందా, లేదా? అని ఇవాళ కొంతమంది ప్రశ్నిస్తున్నారు.



## మోడీ ఇంట్లో కొత్త జీవి


**లేగదూడ ఫోటోను షేర్ చేసి ప్రధాని**

న్యూఢిల్లీ,సెప్టెంబర్14నిజం చెపుతాం

మా ఇంట్లో కొత్త వ్యక్తి వచ్చి చేరిందంటూ ప్రధాని మోడీ వీడియో విడుదల చేశారు. ఢిల్లీలోని లోక్ కల్యాణ్ మార్గ్ లో ప్రధాన మంత్రి అధికారిక నివాసం ఉన్న విషయం తెలిసిందే. తన నివాసంలో ఉన్న ఓ ఆవు చిన్ని లేగ దూడకు జన్మనిచ్చింది ఆ దూడకు మోదీ నామకరణం కూడా చేశారు. దూడ నుదుటిపై కాంతికి చిహ్నంగా ఒక ప్రత్యేకమైన గుర్తు ఉంది. ఈ విశిష్ట లక్షణాన్ని పురస్కరించుకుని దానికి ప్రధాని మోదీ 'దీప్‌జ్యోతి'అని పేరు పెట్టారు. తన నివాసంలో లేగదూడకు శాలువా కప్పి ప్రత్యేక పూజలు కూడా చేశారు. అందుకు సంబంధించిన వీడియోను పోస్టు చేశారు. వీడియోలో ప్రధాని మోదీ.. లేగదూడను ముద్దాడుతూ కనిపించారు. ప్రస్తుతం ఈ వీడియో నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది.

## ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం దారుణం

- శాంతిభద్రలకు విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తాం
- సిఎల్పీని విలీనం చేసుకుని విపక్షం లేకుండా చేసిన ఘనులు
- ప్రతిపక్షం అంటే గౌరవం ఉందన్న డిప్యూటి సిఎం భట్టి
- మేడారం గ్రామంలో సోలార్ పైలెట్ ప్రాజెక్టుకు ఎంపిక
- బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్టుకుంటే మాకేం సబంధం అన్న శ్రీధర్ బాబు



కరీంనగర్,సెప్టెంబర్14( (నిజం చెపుతాం

బాధ్యతగల ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం బాధ కలిగించిందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పర్యటన సందర్భంగా..ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, అరెకపూడి గాంధీ వ్యవహారంపై స్పందించారు. ఎమ్మెల్యేలు రోడ్డెక్కి కొట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం ఏం చేయాలో అది చేస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాన్ని గౌరవించాలని ఉపేక్షించాం. గత భారాస ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది. ప్రతిపక్ష హోదా లేకుండా సీఎల్పీ సీటును సైతం గుంజుకున్నారు. వాళ్ల మాదిరిగా మేము ప్రవర్తించడం లేదు. అసెంబ్లీలో ప్రతిపక్షం గొంతు వినిపించాలని కోరుకుంటున్నాం. ప్రతిపక్ష నేతలంటే మాకు గౌరవం ఉంది. అసెంబ్లీలో అధికార పార్టీ ఎవరో.. ప్రతిపక్ష పార్టీ ఎవరో స్పీకర్ వెల్లడించారు. శాంతిభద్రతలు కాపాడటం మా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత. భాజపా ఉనికి కోసం రాజకీయ డ్రామాలు ఆడుతోందని భట్టి విక్రమార్క విమర్శించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల అకాంక్షలను..చట్టాలుగా మార్చి పాలన కొనసాగిస్తు న్నామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దశాబ్ద కాలంగా పెండింగ్ లో వున్న ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు గ్రామ ప్రజలకు 18 కోట్ల రూపా యలను అందజేశామని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా రుణమాఫీ విషయంలో రాజీపడే ప్రసక్తి లేదన్నారు. రైతులకు ఇన్స్యూరెన్స్ డబ్బులను ప్రభు త్వమే చెల్లిస్తుందన్న భట్టి... 2030 వరకు ప్రత్యామ్నా య మార్గాల ద్వారా 20 వేల మెగవాట్ల విద్యుత్ ఉత్పత్తి దిశగా ముందుకు వెళ్తున్నామన్నారు.

## అసమర్థుడి జీవన యాత్రలా రేవంత్ పాలన

- పాడిని హౌజ్ అరెస్ట్ చేయించి దాడి చేశారు
- దాడి సమయంలో ఉన్న పోలీసులను సస్పెండ్ చేయాలి
- వందరోజుల్లో గ్యారెంటీలు అని తోక ముడిచారు
- అన్నివర్గాలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి
- కాళ్లు పట్టుకుని ఎమ్మెల్యేలను చేర్చుకుంటున్నారు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్

హైదరాబాద్,సెప్టెంబర్14నిజం చెపుతాం

రాష్ట్రంలో అసమర్థుడి జీవన యాత్రలా రేవంత్ పాలన నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రెచ్చిపోయి విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అమెరికా నుంచి హైదరాబాద్ తిరిగొచ్చిన కేటీఆర్.. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. సీఎం రేవంత్ రెడ్డి, అరికెపూడి గాంధీలపై ఘాటైన పదజాలంతో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసి, పోలీసులే దాడి చేయించారని ఆరోపించారు. పాడి కౌశిక్ రెడ్డిని పరామర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తొమ్మిదిన్నర నెలలుగా అసమర్థుడి జీవనయాత్రలా రేవంత్ ప్రభుత్వం కొనసాగుతుందని విమర్శించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని,



రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి, రెండు లక్షల ఉద్యోగాలు అని చెప్పి అన్ని వర్గాలను రేవంత్ రెడ్డి మోసం చేశారని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా ఎమ్మెల్యేల ఇంటికి చేరి, కాళ్లు పట్టుకొని మరీ కండువాలు కప్పుతాడని కేటీఆర్ విమర్శించారు. పదిమంది ఎమ్మెల్యేలు పోయారు, ఇంకా వస్తారు అని కాంగ్రెస్ మంత్రులు నుంచి ఎమ్మెల్యేల వరకు మాట్లాడుతున్నారని అన్నారు. హైకోర్టు తీర్పు తర్వాత కాంగ్రెస్‌లో భయం మొదలైందని తెలిపారు. ఫిరాయింపులపై స్పీకర్‌ను కలిసి సుప్రీం కోర్టు తీర్పులను సైతం ఉటంకిస్తూ పిర్యాదు చేశామని చెప్పారు. దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, కడియం శ్రీహరి మీద డిస్ క్వాలిపై పిటిషన్ వేసింది



## ప్రొఫెట్ ఫర్ ద వరల్డ్' పుస్తకం ఆవిష్కరించిన రేవంత్

హైదరాబాద్,సెప్టెంబర్14(నిజం చెపుతాం

అన్ని మతాలు చెప్పింది ఒక్కటేనని, అందరం కలిసిమెలసి శాంతియుతంగా ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. హైదరాబాద్‌లోని ఆరాంఘర్‌లో రచయిత మౌలానా రెహమాన్ రాసిన ' ప్రొఫెట్ ఫర్ ద వరల్డ్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఇది అందరూ చదవాల్సిన పుస్తకమన్నారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ బోర్డు అధ్యక్షుడు మన నగరవాసి అయినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. '

## విద్యుత్ ఘాతంతో పాడి ఆవు మృతి



వలిగొండ సెప్టెంబర్ 14 (నిజం చెపుతాం)

మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో రైతు మంగ శ్రీను పాడి ఆవు మేత మేస్తుండగా శనివారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందింది. పశు వైద్య అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు సంఘటన స్థలానికి వచ్చి పంచనామ చేసి నిర్ధారణ చేశారు. ఆవు విలువ సుమారుగా ఒక లక్ష రూపాయల వరకు నష్టం జరిగిందని, రైతును ప్రభుత్వం, విద్యుత్ శాఖ వారు సహాయం చేయాలని తోటి రైతులు వేడుకుంటున్నారు.

## మహాలక్ష్మి సబ్సిడీ బాండ్ పేపర్ల పంపిణీ



కుర్మేడు ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం

చింతపల్లి సెప్టెంబర్ 14 నిజం చెపుతాం.

మండల పరిధిలోని కుర్మేడు గ్రామంలో ఆరు గ్యారెంటీ లలో మహాలక్ష్మీ పథకంలో భాగంగా గౌరవ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ఆద్వర్యంలో 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ లబ్దిదారులకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ నుండి వచ్చిన సబ్సిడీ బాండ్ పేపర్లను రేషన్ షాపు ద్వారా లబ్దిదారులకు గ్రామ ప్రజల తో కలిసి అందజేసే కార్యక్రమంలో పాల్గొన్న కుర్మేడు మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం

ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ జైహింద్, మాజీ సర్పంచ్ కురుమేటి బజారు,ఏకుల జంగయ్య,గునిగంటి కృష్ణయ్య,గోరటి యాదయ్య, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు....

## ముదిరాజ్ సంఘం గణపతి మండపంలో అన్నదాన కార్యక్రమం





వలిగొండ సెప్టెంబర్ 14 (నిజం చెపుతాం)

మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం మారబోయిన బిక్షపతి-ఇంద్ర, మారబోయిన నిశాంత్-సుష్మ గ్రామంలోని ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అంతకుముందు గణపతి పూజా కార్యక్రమంలో పాల్గొని ఆశీస్సులు అందుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా మారబోయిన అంజయ్య-అండాలు అన్నదానంలో భాగంగా ఒక క్వింటా బియ్యం అందజేశారు. అనంతరం ముదిరాజ్ సంఘం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నదాతలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బెల్ట్ షాపుల నిషేధంపై కోతులారంలో ర్యాలీ



మునుగోడు సెప్టెంబర్ 14 (నిజం న్యూస్): మునుగోడు మండలం కోతులారం గ్రామంలో మన ప్రియతమ నాయకుడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అదేశాల మేరకు బెల్టు షాపుల నిర్మూలన కొరకై మహిలా సంఘాల సమన్వయం తో గ్రామ సభను ఏర్పాటు చేసి బెల్టుశాపుల నిషేధం ఆవశ్యకతను వివరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టి అధ్యక్షులు బీమనపెల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, మాజి %వీరా% లు పోలగోని సత్యం, కర్నాటి స్వామి,మునుగోడు మాజి సర్పంచ్ మిర్యాల వెంకన్న, కొంపల్లి మాజి సర్పంచ్ జాల వెంకన్న, కోతులారం మాజి సర్పంచ్ లు పారిజాత సత్యనారాయణ, పందుల పూలమ్మ అంజయ్య, గ్రామ శాక ఏపూరి యాదయ్య , యువ నాయకులు వట్టికోటి శేఖర్, పెద్దలు గుర్జ నరసింహ, గుండు రవీందర్,కర్నాటి అంజయ్య, గుండు చెన్నకృష్ణ, పందుల పెంటయ్య, జాజుల మల్లేష్, అమృతమ్మ, మహిళా సంఘాలు, యువ కార్యకర్తలు బచ్చి ప్రసాద్,సూర్యప్రకాష్, జె.వి రవికుమార్, వెంకటేశ్ తదితరులు పాల్గోన్నారు...


## రిపోర్టర్ జహంగీర్ ను పరామర్శించిన టిజెయూ జిల్లా అధ్యక్షుడు యండి.షానూర్ బాబా



ఆలేరు సెప్టెంబర్ 14 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన జర్నలిస్టు మొహమ్మద్ జహంగీర్ సతీమణి అయిన యాస్మిన్ ఇటీవల గుండె పోటుతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా జహంగీర్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.నిరుపేద కుటుంబానికి చెందిన జర్నలిస్ట్ జహంగీర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.అతని వెంట తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు వంగరి శివకుమార్,ఆలేరు మండల ప్రధాన కార్యదర్శి గంగదారి శ్రావణ్ కుమార్ లు ఉన్నారు.

## నేతాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని గణేష్ ని వద్ద అన్నదాన వితరణ కార్యక్రమం



చౌటుప్పల్,సెప్టెంబర్ 14(నిజంచెపుతాం):

నేతాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తంగడపల్లి రోడ్డులో గల గణనాథుని మంటపం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిపారు.ఈ అన్నదాన వితరణ కార్యక్రమం సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్న ప్రసాద పోషకులు కోటిరెడ్డి-ఐశ్వర్య దంపతులు రియల్ టెస్ట్ ఫ్యామిలీ రెస్టారెంట్ వారి చేతుల మీదుగా అన్నప్రసాద కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, స్థానిక కౌన్సిలర్ సందగళ్ల విజయ- సతీష్,వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, 11వ వార్డు కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు,మోగుదాల రమేష్ గౌడ్,యూత్ కమిటీ సభ్యులు ఊడుగు రమేష్ గౌడ్,జిట్టగోని యజ్ఞమాచారి, మండలోజు శ్రీధర్ చారి,చెరుకు రాజు, సంధగళ్ల కిరణ్, పబ్బు శ్రీకాంత్, దాసోజు రాము, కోయల్కర్ మహేష్, బొల్లిపల్లి సాయి, నందగిరి సాయి, కోయగుర కిరణ్, ఎల్లంకి రాజు, సంతగళ్ల పవన్,సుంకరి కార్తీక్, సాయి,వర్కాల శివ, చెరుకు కృష్ణ,సృజన్, సంజయ్,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



యాదగిరిగుట్ట,సెప్టెంబర్14 (నిజంచెపుతాం)

యాదగిరిగుట్ట మండలం బాహుపేట గ్రామానికి చెందిన కురుమ సంఘం అధ్యక్షుడు మచ్చ సత్తయ్య మరణించగా. విషయం తెలిసిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి శనివారం మృతుడి నివాసానికి వెళ్లి సత్తయ్య మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించరు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలం పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పిఏసిఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, మిట్ట వెంకటయ్య,కవిడే మహేందర్,కుండే క్రాంతి కుమార్,శ్రీశైలం,శ్రీకాంత్,అరే ప్రశాంత్ గౌడ్,గజం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



ఆలేరు సెప్టెంబర్ 14 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో మెన్ రోడ్డు గల వర్తక సంఘం ఆధ్వర్యంలో వినాయక మండపం దగ్గర గణపతి పూజలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.అనంతరం ఏర్పాటు చేసిన అన్నప్రాసదా కార్యక్రమంలో పాల్గొన్నారు.వారి వెంట ఆలేరు పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్,స్థానిక 3వ వార్డు కౌన్సిలర్ బేతి రాములు,మాజీ పట్టణ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్ గౌడ్,కోఆప్షన్ సభ్యురాలు బింగి లత,జిల్లా నాయకులు కొలుపుల హరినాథ్,మాజీ ఎంపీటీసీ వర్యులు బింగి రవి,పట్టణ ప్రధాన కార్యదర్శి మరియు ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పాసికంటి శ్రీనివాస్ మరియు వర్తక సంఘం అధ్యక్షులు బింగి సుధాకర్,పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు బింగి నరసింహులు,బేతి కృష్ణహరి,చొల్లేటి ప్రకాష్,గందెఅంజయ్య, మురారిశెట్టి రాజేశ్వర్,భేతి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ షాపింగ్ కాంప్లెక్స్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సహస్ర దీపారాధన కార్యక్రమం...





చౌటుప్పల్,సెప్టెంబర్ 14(నిజం చెపుతాం):

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని హ్యాండ్లూమ్ మార్కెట్ చౌటుప్పల షాపింగ్ కాంప్లెక్స్ నందు గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సహస్ర దీపారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ మాజీ ఎంపీటీసీ గోశిక సుమతి-కరుణాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా షాపింగ్ కాంప్లెక్స్ లోని మహిళా భక్తుల చేత సహస్ర దీపారాధన,పలు రకాల పూలతోటి అందంగా అలంకరించి 1008 దీపాలతో గణనాథుడికి పూజలు చేయడం ఎంతో సంతోషాన్నిచ్చింన్నారు.ప్రతి కుటుంబం గణనాథుడికి నవరాత్రులు పూజలు చేయడం వల్ల ఆ కుటుంబం లోని వ్యక్తుల లోపట మానసిక ధైర్యం,ఆరోగ్యం అందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ సభ్యులు గోశిక కరుణాకర్,బద్దం లింగారెడ్డి,మసరం యాదగిరి,గోలి యాదగిరి, మల్లేశం,ములుగు లక్ష్మయ్య,విష్ణు, మహేందర్, సత్యనారాయణ,గోశిక పాండు,కోడి వనిత,వసంత, మమత,శారద, లావణ్య,సుచిత్ర తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో ఘోర రోడ్డు ప్రమాదం: అంబులెన్స్ డ్రైవర్ మృతి



మిర్యాలగూడ,సెప్టెంబర్ 14 (నిజం న్యూస్)

మిర్యాలగూడ మండలం కిష్టాపురం గ్రామ శివారులో 13-09-2024 రాత్రి సుమారు 11:00 గంటల సమయంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నెల్లూరుకు చెందిన 24 ఏళ్ల రాకేశ్ అనే వ్యక్తి, ఏపీ 39 టి కె 9108 నెంబరు గల ప్రైవేట్ అంబులెన్స్ నడుపుతూ, ఒక కిడ్నీ పేషెంట్ సునీత, ఆమె బందువు సుబ్బమ్మ, కేర్ టేకర్ శివకుమార్, టెక్నీషియన్ సునిల్ కుమార్ లతో కలిసి హైదరాబాద్ వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.మార్గమధ్యలో, నార్కెట్ పల్లి-అద్దంకి రహదారి పై టీఎస్ 05 యు ఎఫ్ 1167 నెంబరు గల వాహనం ఎలాంటి సూచనలు లేకుండా రిపేరు కోసం రాంగ్ పార్కింగ్ చేసినది. ఈ నిర్లక్ష్యంతో నిలిపిన టిప్పర్‌ను గమనించని రాకేశ్, అంబులెన్స్‌తో టిప్పర్ వెనుక భాగంలో బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో రాకేశ్ క్యాబిన్‌లోనే తీవ్ర గాయాలు పాలై అక్కడికక్కడే మరణించాడు. అంబులెన్స్‌లో ఉన్న సునీత, సుబ్బమ్మ, శివకుమార్ లకు స్వల్ప గాయాలు అయినట్లు సమాచారం.

మృతుని తల్లి పుష్పలత ఫిర్యాదు ఆధారంగా టిప్పర్ డ్రైవర్ మనుపాషా పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాకేశ్‌కు భార్య యశశ్విని ఉన్నట్లు తెలిసింది.

సురక్షిత రహదారి నియమాలపై హెచ్చరిక

ఈ సంఘటన పై మిర్యాలగూడ రూరల్ సి ఐ వీరబాబు మాట్లాడుతూ, "రోడ్లపై వాహనాలు రిపేరు చేయవలసినప్పుడు సరైన సూచనలు లేకుండా రాంగ్ పార్కింగ్ చేయడం వల్ల చట్టపరమైన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు. దర్యాప్తు కొనసాగుతోంది

## ప్రకాష్ నగర్ లో ఘనంగా బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు

**అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న డిఎస్పి రాజశేఖర్ రాజు**



మిర్యాలగూడ సెప్టెంబర్ 14(నిజం న్యూస్)

వినాయక చవితి పండుగ సందర్భంగా 8వ వార్డు ప్రకాష్ నగర్,గణేష్ నగర్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.వినాయక మండపం ప్రాంగణంలో స్థానిక 8వ వార్డు ప్రజలు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజుఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారికి 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఆంగోతు చక్రీ నాయక్,టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ బీమ్ల నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు,వినాయక కమిటీ సభ్యుల తదితరులు పాల్గొన్నారు.

## రాణి రుద్రమ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో యజ్ఞం, కుంకుమార్చన



భక్తులకు అన్నప్రసాదం పంపిణీ

చౌటుప్పల్,సెప్టెంబర్ 14(నిజం చెపుతాం)

చౌటుప్పల్ ప్రజల సంక్షేమం,లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ రాణి రుద్రమ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విద్యానగర్ చందన స్కూల్ పక్కన గణేశుడి మండపం ఎదురుగా వేదమూర్తులతో, శాస్త్రోక్తంగా యజ్ఞం నిర్వహించారు.రాణి రుద్రమ కమిటీ అధ్యక్షురాలు పోలోజు శ్రీలత శ్రీనివాస చారి, కమిటీ సభ్యులు,కాలనీ మహిళలు సామూహికంగా అమ్మవారికి కుంకుమార్చన చేశారు.ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు చేపట్టిన అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య ప్రారంభించారు. కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్ బాబు,తాడూరి శిరీష పరమేష్,గాంధీ గ్లోబల్ రాష్ట్ర నాయకులు కేవీపీ కృష్ణారావు,ఉజ్జిని మంజుల,స్థానిక ప్రముఖులు బొంగు జంగయ్య,మోగుదాల రమేష్,బొబ్బిళ్ళ మురళి,ఉడుగు మల్లేష్, గుజ్జుల సురేందర్ రెడ్డి,సామిడి రాఘవరెడ్డి,అందోజు నాగభూషణం,డాకోజీ లక్ష్మీనారాయణ,పాక చిరంజీవి,గోశిక నరసింహ,బోరం ప్రకాశ్ రెడ్డి,పర్ని శివారెడ్డి,మాజీ సర్పంచులు భాతరాజు సత్యం,ముద్దం సుమిత్ర, సత్తయ్య,మాజీ ఎంపీటీసీ సభ్యుడు బత్తుల శంకర్, అన్నదాన పోషకులు డాక్టర్ శ్వేతా ప్రియాంక-సుధీర్, దాసోజు సంపూర్ణ చారి-సంధ్య, దుర్గాప్రసాద్-సౌజన్య, విగ్రహ దాత పుట్ట సైదులు-రమణ,రాణి రుద్రమ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పద్మ, రజిత,అరుణ,ఉష, రాజశ్రీ,నవ్య,ఉమ, నీరజ,సంధ్య,వాణి, సరిత,లావణ్య, పారిజాత,అమరావతి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అన్న భీమోజు నాగార్జున చారి కి మాతృవియోగం



మిర్యాలగూడ, సెప్టెంబర్ 14:(నిజం న్యూస్). తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మిర్యాలగూడ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అన్నభీమోజు నాగార్జున చారి తల్లి లిఅన్నభీమోజు గోవిందమ్మ (80 సం"లిరాలు) ఈరోజు ఉదయం తుదిశ్వాస విడిచినట్లు సమాచారం. ఆమె కడసారి సెలవు 14.09.2024 (శనివారం) నాడు తుదిప్రమాణాన్ని చేరుకున్నారు.అన్నభీమోజు గోవిందమ్మ గారి అంతిమ యాత్ర రేపు ఉదయం 10 గంటలకు టాకా రోడ్‌లోని వారి స్వగృహం నుండి ప్రారంభమై, షాబు నగర్‌లో గల మహాప్రస్థానం వద్ద దహన సంస్కార కార్యక్రమం జరుగుతుంది.మిర్యాలగూడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మరియు అభిమానులు ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, ఈ అంతిమ యాత్రలో పాల్గొనాలని కోరుతున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ, "గోవిందమ్మ గారి సుదీర్ఘ జీవితం త్యాగాలకు ప్రతీక. ఆమెను మేమెప్పటికీ మర్చిపోలేము" అని తెలిపారు.

## ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల సదస్సు



చౌటుప్పల్,సెప్టెంబర్ 14(నిజం చెపుతాం):

ట్రిబుల్ ఆర్ భూనిర్వాసితుల పోరాట ఐక్యవేదిక చౌటుప్పల్ కమిటీ ఆధ్వర్యంలో భూనిర్వాసితుల విస్తృత సమావేశం జి.ఎం.పి.ఎస్ భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ అధ్యక్షతన చౌటుప్పల్ రెవిన్యూ డివిజన్ పరిధిలో ట్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న బాధిత రైతుల ఆధ్వర్యంలో లింగారెడ్డిగూడెంలోని శుభం గార్డెన్ లో నిర్వాసితుల సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా చౌటుప్పల్ సింగిల్ విండో అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి,రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ ట్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతూ ప్లాట్లు,ఇల్లు కోల్పోతున్న నిర్వాసితులకు భూమికి బదులుగా భూమి ఇవ్వాలని,అదేవిధంగా ప్లాట్లు ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులకు ప్రస్తుత మార్కెట్ రేటు ఇవ్వాలని, అరకొర పరిహారం ఇచ్చి చేతులు దులుపుకోవాలని చూస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాంతంలోని భూనిర్వాసితులకు భూములు కోల్పోయిన రైతులకు భూమి ఇవ్వాలి లేదా బహిరంగ మార్కెట్ రేటు పకారము నష్టపరిహారం చెల్లించి వారిని ఆదుకోవాల్సింది పోయి వారిని అనేక రకాల భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. కాబట్టి భూ నిర్వాసితులకు తగిన న్యాయం జరిగే వరకూ పోరాటం ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

తక్షణమే స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,స్థానిక భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు బాధ్యతగా తీసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం వలిగొండ రోడ్డు చౌరస్తాలో భూనిర్వాసితులు ధర్నా నిర్వహించారు.వెంటనే పోలీసులు జోక్యం చేసుకొని ధర్నాన్ని విరమింపజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ బోరం నర్సిరెడ్డి,రైతు నాయకులు పల్లె శేఖర్ రెడ్డి,ఆకుల ధర్మయ్య,బోయ యాదయ్య, గుండెబోయిన వెంకటేశం,గోపగోని లక్ష్మణ్, ఉష్కాగుల రమేష్,సందగల్ల మల్లేష్,జాల వెంకటేష్,జంగయ్య, శ్రీశైలం, యాదయ్య, మైసయ్య,నరసింహ, గుండబోయిన వేణు,పంకర్ల యాదయ్య,బలిక నరసింహ,ఎల్లప్ప,మారుపాక లింగం,బోరం ప్రకాష్ రెడ్డి,బోగయ్య, యాదయ్య,మల్లేష్, నాగిల్ల వెంకటేశ్,రవీందర్ రెడ్డి,ఉపేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,అంజయ్య మరియు వందలాదిమంది భూనిర్వాసిత రైతులు పాల్గొన్నారు.

## చౌరస్తా యువజన సమాఖ్యా ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం



అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్సై జగన్

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 14,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో స్థానిక చౌరస్తాలో చౌరస్తా యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై జగన్,విచ్చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌరస్తా యువజన సమాఖ్య కమిటీ సభ్యులు,తదితరులు, పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ సెప్టెంబర్ 14 (నిజం చెపుతాం)

మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన రూపని సత్తయ్య క్రిమిసంహారక మందు సేవించి శుక్రవారం మరణించడం జరిగింది. నిరుపేద కుటుంబం కావడంతో వారి కుటుంబ సభ్యులకు కంచి రాములు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామ నాయకులు పైళ్ళ శేఖర్ రెడ్డి, పర్వతం రాజు, బుగ్గ శ్రీనివాస్, వడ్డేమాన్ ఎల్లయ్య, కళ్లెం జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ అన్నా మెమోరియల్ సీబీఎస్ఈ పాఠశాలలో అసాంఘిక కార్యక్రమాలు



స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు

స్కూల్ ముందు బీజేవైఎం కార్యకర్తల ఆందోళన

చౌటుప్పల్,సెప్టెంబర్ 14(నిజం చెపుతాం):

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం అన్నా మెమోరియల్ సీబీఎస్ఈ పాఠశాల అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని ఆరోపిస్తూ విద్యార్థినుల తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో అన్న మెమోరియల్ పాఠశాల ముందు బీజేవైఎం నాయకులు దిండు భాస్కర్,బీజేవైఎం మండల అధ్యక్షులు పబ్బు వంశీ గౌడ్ ల ఆధ్వర్యంలో బీజేవైఎం కార్యకర్తలు ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ

స్కూల్లో కొందరు విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలై మరి కొందరు విద్యార్థులను కూడా మద్యం,సిగరెట్లు సేవించాలని ఒత్తిడి చేస్తున్నారని,తమ కూతురు తమకు తెలపడంతో సీబీఎస్ఈ ప్రిన్సిపల్ కు తెలపడంతో ప్రిన్సిపల్ పాఠశాల యజమాన్యంకు సమాచారం అందించగా పాఠశాల యాజమాన్యం స్పందించకపోగ,ఈ సంఘటనలో కొందరు పాఠశాలలోని టీచర్ల పిల్లలు ఉండడంతో వారి విషయాలు బయటకు పోకుండా ఉండేందుకు తనను సస్పెండ్ చేస్తామని బెదిరిస్తున్నారని తెలిపారన్నారు.ఈ విషయంపై సీబీఎస్ఈ ప్రిన్సిపాల్ సుధారాణి మరియు పిల్లల తల్లిదండ్రులమైన మేము కలిసి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. పోలీసులు మరియు విద్యాశాఖ అధికారులు పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని తెలిపారు.

బీజేవైఎం నాయకులు మాట్లాడుతూ అన్న మెమోరియల్ పాఠశాలలో మైనర్ దశ నుండి మత్తు పదార్థాలకు బానిసలుగా ప్రోత్సహిస్తున్నారని, పాఠశాల యాజమాన్యం అధిక ఫీజులు తీసుకోవడంతో పాటు విద్యార్థుల చదువు పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఈ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.ఈ ఆందోళన కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు మునగాల రాజశేఖర్ రెడ్డి,బాతరాజు వెంకటేష్,మండల ప్రధాన కార్యదర్శి వినయ్ రెడ్డి,నరేష్,ఉపాధ్యక్షులు పందుల శరత్ గౌడ్,వెలుమ వినయ్, శివ,మల్లారెడ్డి,పవన్, సంతోష్,ఓం శివ,కంచర్ల నాగరాజ్,దూసర్ శివ సాయి,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ



కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి, వెంకటేశ్వర్లు కౌన్సిలర్ పంగరెక్క స్వామి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 14(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక 8వ వార్డులో శుక్రవారం రోజు రాత్రి అయోధ్య యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జంఖానా గూడా వసుంధర థియేటర్ సమీపంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు , స్థానిక అవార్డు సభ్యులు పంగారెక్క స్వామిలు విచ్చేసి గణపయ్యకు ఘనంగా పూజలు నిర్వహించిన అనంతరం పూజకు విచ్చేసిన స్థానిక భక్తులకు ప్రజలకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ నెల 16 సోమవారం రోజు గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన శోభాయాత్రను నిర్వహించాలని ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కర్ణాకర్, పరశురాం,కూర శివ నాగేందర్ మరియు యూత్ సభ్యులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే లో జాతీయ హిందీ భాషా దినోత్సవ కార్యక్రమం..!



విద్యార్థులు హిందీ భాష పై మక్కువ పెంచుకోవాలి

పాఠశాలలో కళాకృతుల ప్రదర్శన ఏర్పాటు

ప్రిన్సిపల్ కుందూరు నారాయణరెడ్డి

చౌటుప్పల్,సెప్టెంబర్14 (నిజం చెపుతాం):

కొత్తగూడెం పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో జాతీయ హిందీ దివాస్ ను శనివారం ఘనంగా హిందీ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కుందూరు నారాయణరెడ్డి కార్యక్రమంలో పాల్గొని భాషా ప్రాముఖ్యత,భాష నైపుణ్యత,గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు జాతీయ భాష అయిన హిందీని ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలని కోరారు.హిందీ భాష ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. జాతీయ హిందీ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా కవుల డ్రాయింగ్, పద్యపఠన, డ్రాయింగ్,పాటల పోటీలను విద్యార్థులకు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.అనంతరం విద్యార్థులు హిందీ భాషా ప్రాముఖ్యతను తెలియజేసేలా తయారుచేసిన కళాకృతులను,తాము చిత్రించిన చిత్రపటాలను, ఎగ్జిబిషన్ కార్యక్రమంగా ఏర్పాటు చేయడంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తిలకించారు ప్రిన్సిపాల్ కుందూరు నారాయణరెడ్డి,ఏటిపి అనురాగిణి,హిందీ ఉపాధ్యాయులు ఇలియాస్,రాజు,అన్వర్ ఉన్నీసా,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకంలో 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్



మునుగోడు సెప్టెంబర్ 14 (నిజం న్యూస్): మునుగోడు మండలం రత్నపల్లి గ్రామంలో ఆరు గ్యారెంటీ ల మహాలక్ష్మీ పథకంలో భాగంగా గౌరవ శాసనసభ్యులు టైగర్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ లబ్దిదారులకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ నుండి వచ్చిన సబ్సిడీ బాండ్ పేపర్లను రేషన్ షాపు ద్వారా లబ్దిదారులకు గ్రామ ప్రజల తో కలిసి అందజేసే కార్యక్రమంలో రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ బొమ్మగొని రామచంద్రం,బొమ్మగొని భిక్షం, జిట్టగొని మహేష్, పున్నమ్ లింగయ్య, గౌరయ్యా, రాసమల్ల వెంకన్న, చొల్లేటి వెంకటేశ్వర్లు, రసమల్ల కృష్ణ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు....

## ప్రతి ఒక్కరు గణనాథుని ఆశీస్సులు పొందాలి

- సోనగంటి గోవర్ధనాచారి
- తీదేడు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు



చింతపల్లి సెప్టెంబర్ 14 నిజం చెపుతాం..

ప్రతి ఒక్కరు గణనాథుని ఆశీస్సులు పొందాలని తీదేడు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సోనగంటి గోవర్ధనాచారి అన్నారు.తీదేడు గ్రామంలో శ్రీ వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పి.ఏ.సి.యస్ డైరెక్టర్ తిరుమణి పాపయ్య,మద్రు శ్రీనివాస రావు,మద్రు సురెందర్ రావు,దాసరి శ్రీను,మద్రు జనార్ధన్ రావు, రంగారావు, ముద్దం వెంకటయ్య,శ్రీ వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు,తీదేడు గ్రామ ప్రజలు తదితరులున్నారు.

## మోటార్ సైకిల్ కారు డి వ్యక్తి దుర్మరణం

చౌటుప్పల్ సెప్టెంబర్ 14(నిజంచెపుతాం):

మోటార్ సైకిల్ కారు ఢీకొని వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన చౌటుప్పల్ మండల కేంద్రంలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. చౌటుప్పల్ ఎస్సై యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం తేది.13.09.2024 సాయంత్రం సుమారు 06.00 గంటలకు బైరం వెంకన్న(23)తనమోటార్ సైకిల్ %ూ 07 ఎఖీ% 2912 యమహా పై చౌటుప్పల్ టౌన్ కి వెళ్లి తన స్నేహితులతో కలిసి వినాయక నిమజ్జనంలో పాల్గొని,నిమజ్జనం పూర్తి చేసుకుని తిరిగి తేది 14.09.2024 రోజు ఉదయం సుమారు 01.30 గంటల సమయంలో వలిగొండ క్రాస్ రోడ్డు వద్దకు వచ్చే వరకు అంతలో చిట్యాల వైపు నుండి లింగారెడ్డిగూడెంకు వెళ్ళు మహేంద్ర కారు %ు+ 10 ు/=% 9017 గల దాని డ్రైవర్ అతివేగంగా జాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి బైరం వెంకన్న మోటార్ సైకిల్ ను ఢీకొట్టగా,అతనికి తలకు మరియు ఇతర శరీర భాగాలలో బలమైన గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తము అంబులెన్స్ లో హైదరాబాద్ కు వెళ్తుండగా మార్గమధ్యలోని తూప్రాన్ పేట గ్రామ శివారుకు వెళ్లేసరికి వెంకన్న మృతి చెందినాడు. ఇట్టి విషయంలో మృతుని తండ్రి బైరం సైదులు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకొని ఎస్ఐ కనకటి యాదగిరి దర్యాప్తు చేస్తున్నారు.

## గడ్డమీది శ్రీనివాస్ యాదవ్ జ్ఞాపకార్థం కల్వేలపాలెంలో గణేష్ ఉత్సవాల్లో అన్నదానం

మాడుగుల పల్లి మండలం సెప్టెంబర్ 14 (నిజం చెప్తా)

మాడుగులపల్లి మండలం కల్వల పాలెం గ్రామంలో గడ్డమీద శ్రీనివాస్ యాదవ్ జ్ఞాపకార్థంగా వారి యొక్క స్నేహితులు నాంపల్లి గిరి చింతకాయల సంతోష్ గడ్డమీద సైదులు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు గణేష్ నవరాత్రులు జరుగుతున్నటువంటి కల్వలపాలెం గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నాంపల్లి సైదులు రంగన్న ఉపేందర్ శివ నాగరాజు నవీన్ సైదమ్మ జానకమ్మ లక్ష్మమ్మ పద్మ తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మదర్ డైరీ ఛైర్మన్ గా గుడిపాటి మధుసూదన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక

తుర్కపల్లి,సెప్టెంబర్ 14(నిజం చెపుతాం) :

మదర్ డైరీ చైర్మన్ గా తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామానికి చెందిన పాల సంఘం చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికల అధికారి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్ల భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పత్రని అందజేశారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ పాడి రైతుల సంక్షేమానికి, అభివృద్ధి కి అన్నివేలల అందుబాటులో ఉండి అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు.నా ఎన్నికకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ,మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల 'ఐలయ్య,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి ,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి,మాజీ మదర్ డైరీ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి,ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దనావత్ శంకర్ నాయక్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి,మదర్ డైరీ డైరెక్టర్ లు, పాల్గొన్నారు.

## బైక్ ఢీకొని వ్యక్తికి గాయాలు

చౌటుప్పల్,సెప్టెంబర్ 14(నిజం చెపుతాం):

చౌటుప్పల్ మండలం లింగోజిగూడం స్టేజి వద్ద జాతీయ రహదారిపై రోడ్డు దాటుతున్న వ్యక్తిని మోటార్ సైకిల్ తో ఢీ కొన్న సంఘటన చోటుచేసుకుంది.స్థానిక ఎస్ఐ యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం తేదీ 14.09. 2024 ఉదయం సుమారు 11.00 గంటల సమయంలో లింగోజిగూడెం గ్రామానికి చెందిన జంపాల కిషన్(63)తన కుమారునికి లంచ్ బాక్స్ ఇవ్వడానికి దివిస్ పరిశ్రమ వద్దకు వెళ్లి, తిరుగు ప్రయాణంలో ఆటోలో వచ్చి,లింగోజిగూడెం స్టేజి వద్ద దిగి రోడ్ దాటుతుండగా జాతీయ రహదారి 65 వద్ద తనకు ఎదురుగా వస్తున్నటువంటి %ూ 05 ఖీఎ% 3319 నెంబర్ గల మోటార్ సైకిల్ దాని డ్రైవర్ అతి వేగంగా,అజాగ్రత్తగా వచ్చి కిషన్ ను ఢీకొట్టగా కిషన్ రెండు కాళ్ళకు బలమైన రక్త గాయాలు అయినాయి.అతను ప్రస్తుతం నాగోల్ సుప్రజ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.ఈ సంఘటనలో గాయపడ్డ వ్యక్తి కుమారుడు జంపాల సాయితేజ చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా స్థానిక ఎస్సై కనకటి యాదగిరి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ పాలనతో... ప్రజల కష్టాలు

**మాజీ జెడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ ఆగ్రహం**



తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 14 నిజం చెపుతాం

పాలనను గాలికి వదిలి, హైడ్రా పేరుతో హడావిడి చేస్తు, రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాల్లో రోజు విద్యార్థులు చనిపోతున్న పట్టించుకో వడం పోగా వ.హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై శేరి లింగంపల్లి ఎమ్మెల్యే అరెకేపుడి గాంధీ,మరియు ఆయన అనుచరులు దాడి చెయ్యడం హేయమైన చర్య అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,మాజీ జడ్పీటీసీ దావుల వీర ప్రసాద్ యాదవ్ అన్నారు.ప్రజా పాలన అని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులపై దాడులు చేస్తుందని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో అనేక కేసులు,నిర్బంధాలు ఎదుర్కున్న గులాబీ సైనికులు మీ దాడులకు బయపడరని అన్నారు.కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడిచేసిన వ్యక్తులపై హత్యా యత్నం కేసులు నమోదు చెయ్యాలని డిమాండ్ చేశారు.కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి కోరుతూ పోలీసు కమిషనర్ కార్యాలయంలో శాంతియుత నిరసన చేపట్టిన మాజీ మంత్రి హరీష్ రావు బిఆర్ఎస్ ఎమ్మెల్యే ల అరెస్టు ను ఆయన ఖండించారు.

## ఆంధ్ర నాయకులను తరిమికొట్టిన చరిత్ర... దామన్నదే...

**మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఘనంగా పుట్టినరోజు వేడుకలు**



తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 14 నిజం చెపుతాం

తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరుగని పోరాటం చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తాను నచ్చిన సిద్ధాంతం కోసం కాంగ్రెస్ జెండా పెట్టి, తన నమ్ముకున్న కార్యకర్త నాయకులకు నేటి వరకు కూడా అండదండగా ఉండడం గర్వించదగ్గ విషయమని అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలవ ప్రధాని ప్రతి నాయకుడు కార్యకర్తలకు చేయాలని రానున్న సంస్థాగత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించుటకు కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పెండెం రామ్మూర్తి పెద్ద బోయిన అజయ్ కుమార్ , రాంబాబు యాదవ్, ముత్యాల వెంకన్న వీరబోయిన రాములు కొమ్ము జోహార్, అక్కినపల్లి రాములు, బొంకూరి రమేష్ ,బొంకూరి రంజిత్ తదితరు నాయకులు పాల్గొన్నారు

## నేరేడుచర్ల అంజలీ స్కూల్ ఏర్పాటు చేసిన గణేశ్ శోభయాత్రలో ...



నేరేడుచర్ల14(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ అంజలీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గత కొద్ది రోజులుగాపూజలుఅందుకుంటున్న గణనాథుని శోభయాత్రను శనివారం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన వాహానంపైన గణేశ్ విగ్రహాంను ఉంచి విద్యార్థులు, మహిళల కోలాట ప్రదర్శన నడుమ నృత్యాలతో పట్టణ పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకవెళ్లి సాగర్ కాల్వలో వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సైదిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత, ఉపాధ్యాయులు జానకిరాములు నాగప్రసాద్ రవీందర్ రెడ్డి శ్రీనివాస రెడ్డి నాగరాజు జనర్థాన్ రెడ్డి, నాగేంద్రబాబు ఆదినారాయణ ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## ఎస్ఆర్కే అపార్ట్మెంట్లో అన్నదానంకార్యక్రమము.

**ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ .**

**కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొణతం చిన్నవెంకటరెడ్డి.**



నేరేడుచర్ల 14( నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల గణపతి నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా శనివారం నేరేడుచర్ల పట్టనంలోని రాఘవేంద్ర కాలనీ, ఎస్ఆర్కే అపార్ట్మెంట్లో –మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మున్సిల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, ఎస్ఐ రవిందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొణతం చిన్నవెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ పారేపల్లి శేఖర్రావు, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డిలు ప్రారంభించారు. కార్యక్రమాల్లో పాలకవీడు మాజీఎంపీపీ భూక్యగోపాల్, మార్కెట్ వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోతు మోతీలాల్, వాసవీ, వనితా, ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు

## తెలంగాణ సాయుదపోరాటాల వారోత్సవాల ముగింపు సభను జయప్రధం చేయాలి.

**సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దనుంజయనాయడు.**



నేరేడుచర్ల,14 /నిజం చెపుతాం న్యూస్ :

ఈనెల 21న హైదరాబాదులో జరగనున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభను జయప్రధం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయనాయుడు కోరారు. శనివారం స్థానిక విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూసీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 11 నుంచి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా అమరవీరులందరినీ స్మరించుకోని మిగింపు సభను ఈనెల 21న హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ జాతీయ సమితీ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శులు నక్క బాల మల్లేష్, తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి గన్నా చంద్రశేఖర్ లు హాజరవుతున్నందున జిల్లా వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ కార్మికులందరూ హాజరుకావాలని కోరారు. సమావేశంలో సీపీఐ మండల, పట్టణ కార్యదర్శులు యల్లబోయిన సింహాద్రి, కత్తి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఉన్నారు.

## విద్యానగర్ లో అన్నదాన కార్యక్రమం.



ప్రత్యేకంగా పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్న వెంకట్ రెడ్డి

నేరేడుచర్ల 14(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డు విద్యానగర్లో గణేష్ కమిటీ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ రెండో వార్డ్ కౌన్సిలర్ రనపంగా నాగయ్య మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మినరసింహారావు తాళ్ల సురేష్ రెడ్డి కట్టా గణేష్ రెడ్డి సిపిఎం నాయకులు కొదమ గుండ్ల నాగేష్ టిడిపి నాయకులు పాల్వాయి రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంజమూరి శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ నాయకులు పోన్నం సుఖేందర్ గౌడ్ నగేష్ గౌడ్ మాజీ వార్డ్ మెంబర్ పొన్నం సోమయ్య గౌడ్ కెవిఆర్ హెూటల్ యజమాని నరసింహ పోన్నం సుధీర్ గౌడ్ గునుగంటి సుధాకర్ గౌడ్ ఇంజమూరి సతీష్ విద్యానగర్ యూత్ కమిటీ సభ్యులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాన్ పహాడ్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం...



ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు.

పాలకీడు 14 /నిజం చెపుతాం న్యూస్:

పాలకీడు మండలం జాన్పహాడ్ గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా నేడు ఎనిమిదవ రోజు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు విచ్చేసి విఘ్నేశ్వరుడి ఆశీస్సులు తీసుకొని స్వామివారికి కొబ్బరికాయ కొట్టి పూజలు చేసి తదుపరి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రజలందరిపై ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఉండాలని అందరూ ఆయురారోగ్యాలతో పాడిపంటలతో విలసిల్లాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా పార్టీ నాయకులు కొత్తూరు వెంకటేశ్వర్లు ఫ్రెండ్స్ యూత్ సభ్యులు గ్రామ సభ్యులు జాన్ పహాడ్ పరిసర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విజయ గణపతి దేవాలయంలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

కోదాడ, సెప్టెంబర్ 14 (నిజం చెపుతాం)



కోదాడ పట్టణంలోని విజయ గణపతి దేవాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు కమిటీ సభ్యులు కనుల పండుగగా నిర్వహిస్తున్నారు. భక్తులకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల పాల్గొని ప్రారంభించారు. అనంతరం లక్కీ డిప్ ద్వారా స్వామివారి 25 కేజీల లడ్డును డ్రాలో గెలుపొందిన క్రితిక్ అనే భక్తుడికి అందజేశారు. అదేవిధంగా అన్నదానం సందర్భంగా స్వామివారి 12 కేజీల లడ్డును పట్టణంలోని ఓరుగంటి నారాయణ ధనలక్ష్మి అండ్ సన్స్ జువెలరీ షాప్ నిర్వాహకులు ఓరుగంటి వెంకట బ్రహ్మం, రాము, నవీన్ కుమార్, నిఖిల్ లు 18,116 రూపాయలకు వేలంలో దక్కించుకున్నారు.అనంతరం అదే లడ్డును భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బోలిశెట్టి కృష్ణయ్య విచ్చేసిన అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజయ గణపతి దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనగర్ కాలనీలో మహా అన్నదానం



కోదాడ, సెప్టెంబర్ 14 (నిజం చెపుతాం) గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తువరపు పాండురంగారావు అన్నారు. కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ 17వ వార్డులో బత్తినేని హనుమంతరావు ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కాగా భక్తులకు అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నా మాజీ డిసిసిబి చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్తవరపు పాండురంగారావు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. కమిటీ సభ్యులు బత్తినేని హనుమం తరావు, భూసాని మల్లారెడ్డి, హరి ప్రసాద్,కేతిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాసరావు, మల్లికార్జున్,వీరారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,వల్లూరి సుబ్బారావు,అఖిల్,పత్తిపాక కృష్ణ, పవన్ రెడ్డి,అజయ్,సాయి, మాధవరావు, ఉప్పగండ్ల శ్రీను, రాంబాబు పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ దందా రేషన్ డీలర్లే కేజీ .10 నుంచి 15 రూపాయలు కొనుగ లు



నిజం న్యూస్ సెప్టెంబర్ 14 (ఎర్రగొండపాలెం ప్రతినిధి )ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం ఏరియాలో జరుగుతున్న అక్రమ రేషన్ దందా గురించి ఈరోజు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు పెద్దలు శ్రీ నాదెండ్ల మనోహర్ గారిని సచివాలయంలో కలసి ఈ ప్రాంతంలో జరుగుతున్న అక్రమ రేషన్ వ్యాపారం అక్రమార్కుల యొక్క భరతం పట్టవలసిందిగా కోరుతూ వివిధ పత్రికల్లో వచ్చినటువంటి ఎర్రగొండపాలెం ఏరియా రేషన్ దందా గురించి వారికి వినతి పత్రం ద్వారా సమర్పించడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి తక్షణం ఈ ప్రాంతంలో అక్రమ రవాణాలను నివారిస్తానని అవసరమైతే ఎంత కఠిన చర్యలైనా తీసుకుంటానని తెలియజేశారు ఇట్లు మీ నలగాటి మల్లికార్జున నాయుడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం అధికార ప్రతినిధి

## థాంక్యూ సీఎం సార్




నిజం చెపుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 14

గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసినటువంటి స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో ( ఎస్ ఈ బి ) ని రద్దు చేస్తూ ఎక్సైజ్ డిపార్ట్మెంట్లో విలినం చేయడం జరిగింది ఈ నిర్ణయాన్ని హర్షిస్తూ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, ఏంఫోర్స్మెంట్ ఆఫీస్, అనంతపురం, కార్యాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర యొక్క చిత్రపటాలకి పాలాభిషేకం చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఉద్యోగస్తులు ....

సీఐ కృష్ణమూర్తి , ఎస్సై జహీర్, హెడ్ కానిస్టేబుల్ పురుషోత్తం, కానిస్టేబుల్ నాగలింగ నిర్వహించడం జరిగింది.

## శ్రీ సిద్ధి వినాయకునికి పాలాభిషేకం



పార్వతీపురం సెప్టెంబరు 14(నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం మన్యం జిల్లా, సీతానగరం మండల కేంద్రం లో వెలమ వారి వీధిలో శ్రీ గణేష్ నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా శ్రీ సిద్ధి వినాయకునికి పాలాభిషేకం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమం లో గణేషునికి పాలు, పెరుగు, వివిధ రకాల పల్లు రసాలతో అభిషేకం చేశారు, ఈ కార్యక్రమానికి చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు, అనంతరం తీర్థ ప్రసాదములు స్వీకరించారు, ఈ కార్యక్రమం శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ, వెలమ వారి వీధి ఆధ్వర్యంలోఘనంగా జరిగింది.

## గ్రామాలలో నేత్ర వైద్యం సృష్టికర్త డాక్టర్ శివా రెడ్డి





పార్వతీపురం సెప్టెంబరు 14(నిజం చెపుతాం ప్రతినిధి) : డా శివారెడ్డి జయంతి సందర్భంగా దేశము గర్వించ దగ్గ నేత్ర శస్త్ర చికిత్స నిపుణులు గా ప్రసిద్ధి గాంచిన ఇతని పుట్టినరోజు సంధర్బంగా రాష్ట్ర నేత్ర వైద్య అధికారుల సంఘం ఘనంగా నివాళుల ర్పించి అతను చేసిన సేవలు గుర్తు చేసుకొని అతను అడుగు జాడల్లో సేవలు చేయాలని నిర్ణయించారు. డాక్టర్ పెరుగు శివారెడ్డి కర్నూలు జల్లాలో దిన్నెదేవరపాడు గ్రామములో 1920సెప్టెంబర్ 12న జన్మించి 1946లో మద్రాస్ విశ్వవిద్యాలయం లో ఎమ్.బి.బి. యెస్ పూర్తి చేసి,1952లో ఎమ్. యెస్ పట్టాని పొంది మద్రాస్ వైద్య సర్వీస్ లో సహాయ సర్జన్ గా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించి ఆంధ్రా వైద్య కళాశాల లో సహాయ ప్రొఫెసర్ గా, ఉస్మానియా వైద్య కళాశాల లో ప్రొఫెసర్ మరియు సూపరి%శీ%టిండెంట్ గా పనిచేసి రాష్ట్ర ప్రభుత్వ సర్వీసు లో డైరెక్టర్ గా పనిచేసారు.ఇతను అనేక దేశాలు పర్యటించి గౌరవప్రదమైన సేవలు అందించారు.ఇతని స్నేహితులు అమెరికా లో స్థిరపడి డబ్బులు బాగా సంపాదించొచ్చు అని వొత్తిడి చేసినా నేను ఇండియాకు సేవలు అందించాలని ఇండియాలోనే వుండి పోయారు. మూడు దశాబ్దలపాటు నేత్ర వైద్యం అందించి ఎంతో మంది పేదలకు కంటిచూపు కలిగే భాగ్యం కలిగించారు. ఇప్పటికీ ఇతని శిష్యులు దేశ విదేశాలలో నేత్ర వైద్య నిపుణులు గా సేవలందిస్తున్నారు. ఈయన దేశం లో పద్మశ్రీ, పద్మభూషణ్ విదేశాల్లో బి. సి. రాయ్ అవార్డు,జీన్ రిసెల్ అవార్డు,అడెన్వాల ఓలేషన్ గోల్డ్ మెడల్ ఇంకా ఎన్నో అందుకున్నారు.ఇతను వైద్యంతో పాటు సామాజిక సేవలు, గ్రంథ రచనలు, సైంటిఫిక్ వ్యాసాలు వ్రాసేవారు. ఈయన నేత్ర వైద్య రంగానికి అసమాన సేవలందించి 2005 ఆగస్టు లో పార్కిన్సన్ వ్యాధి కి గురి అయి సెప్టెంబర్ 6వ తారీఖున గుండెపోటుతో మరణించారు.ఇతను 85 సంవత్సరాలు జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాతగా నిలిచిన డాక్టరు పెరుగు శివారెడ్డి తెలుగు వారికి గర్వకారణం, చిరస్మరణీయుడు.ఇతని జయంతిని పురస్కరించుకొని జిల్లా అందత్వ నివారణ సంస్థ కార్యాలయంలో జిల్లాలో పనిచేస్తున్న నేత్ర వైద్య అధికారులు,సహాయకులు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న నేత్ర వైద్య నిపుణులు అందరూ స్మరించుకుని అతను చేసిన సేవలను గుర్తెరిగి అందరూ నేత్ర వైద్య సేవలు అందించాలని, పజలందరికి కంటి చూపు మెరుగు పరిచే విధంగా పనిచేస్తామని జిల్లా అందత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి తెలిపారు. ఈ కార్యక్రమములో అందరూ నేత్ర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మాదేపల్లి గ్రామంలో శుద్ధి అంతంతే.. కొళాయిలకు మురుగే





ఏలూరు సెప్టెంబర్ 14( నిజం పత్రిక ప్రతినిధి) : ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉంది. ఏలూరు రూరల్ మండలం మాదేపల్లి గ్రామంలో నిత్యం తాగునీరు కలుషితంగా సరఫరా అవుతోంది. నీటి శుద్ధికి రూ. లక్షలు ఖర్చు చేస్తున్న ఫలితం లేకుండా పోతుంది. వైకాపా పాలకుల నిర్లక్ష్యం, అధికారుల తీరుతో ప్రస్తుతం గ్రామ వాసులు కలుషిత నీటినే తాగాల్సి వస్తోంది. ప్రస్తుతం అధికారులు అదే తీరును కొనసాగిస్తూ ప్రజలను రోగాల బారిన పడేలా చేస్తున్నారు. నిధులు మింగేస్తూ: గ్రామంలో 10 కి పైగా వార్డులు ఉన్నాయి సుమారు 5 వేల వరకు జనాభా ఉన్నారు. ప్రతిరోజు 15 ఎం ఎల్ డి నీటిని సరఫరా చేయాల్సి ఉండగా 10 ఎం ఎల్ డి నీటిని అందిస్తున్నారు. వాళ్ళు వార్డుల్లో నిత్యం తాగునీరు కలుషితంగానే వస్తోంది. గ్రామ పంచాయతీ పరిధిలో సుమారు వెయ్యకు పైగా కొళాయి కనెక్షన్లు ఉన్నాయి. నీటి సరఫరాకు, నీటి సుద్దికి, ఏటా లక్షల్లో ఖర్చు చేస్తున్నట్లు సమాచారం. పాలకవర్గం ఏర్పడిన మొదలు పాలకవర్గ సమావేశాల్లో నీటి శుద్ధికి, నీటి సరఫరాకు, పైపులైన్ల లీకేజీలు, మోటార్ల రిపేర్లు ఇతర పనులకు నిధులు కేటాయిస్తున్నారు. నిధులు భారీగా విసిస్తున్న శుద్ధ జలాన్ని వ ా ( త ◌ ం అందించలేకపోతున్నారు. బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ వీధులలో నీరు కలుషితంగా సరఫరా అవుతోందని ప్రజలు చెబుతున్నారు. వీధుల్లో ము రుగు కాలువల్లో కొన్నిచోట్ల పైపులైన్లు ఉండడంతో నీరు కలుషితమై దుర్వాసన వస్తుంది.

### నీటి పరీక్షలు, ట్యాంకు పరిశుభ్రత కరువు

గ్రామంలో ఓవర్హెడ్ ట్యాంక్ ల పరిస్థితి ప్రశ్నార్ధకంగా మారింది. లింగారిగూడెం, గురకలపేట, సుస్మిత నగర్ లలో వాటర్ ట్యాంకులు ఉన్నాయి. సుస్మిత నగర్ ఓ హెచ్ ఆర్ నిర్మించి ఏడాది గడుస్తున్నా తల వివాదం కారణంగా కాలనీవాసులకు అందుబాటులోకి రాలేదు. దీంతో కాలనీవాసులు బోరు నీటినే తాగడానికి వినియోగిస్తున్నారు. గ్రామ పరిధిలో 10 కిలోమీటర్లు పరిధిలో డిస్ట్రిబ్యూషన్ లైన్లు ఉన్నాయి. నీటి సరఫరా చేసేవారు, పంపు ఆపరేటర్లు, ఇతర సిబ్బంది సుమారు పదిమంది వరకు పని చేస్తున్నారు. గ్రామంలో ట్యాంకులను శుభ్రపరిచిన తేదీ, తదుపరి శుభ్రం చేయాల్సిన తేదీలు కూడా రాయడం లేదు. అసలు ట్యాంకులను శుభ్రం చేస్తున్నారా లేదా అన్నది ఎవరికి. సచివాలయం సిబ్బంది వారి ప్రాంతాల్లో ప్రతిరోజు నీటి నమూనాలు పరీక్షించి డిఎంఏ వెబ్సైట్లో పొందుపరచాల్సి ఉంది. దీంతో నీటి పరీక్షల ఊసే లేదు గ్రామంలో నీటి సరఫరా లో సమయపాలన లేకుండా పోతుందని మహిళలు చెబుతున్నారు. నీటి పరీక్ష విభాగం సిబ్బంది నెలలో రెండుసార్లు వచ్చి నీటి నమూనాలు తీసుకెళ్లి పరీక్షించాలి. అసలు నమూనాలు స్వీకరిస్తున్న దాఖలాలు లేవు. ఫిల్టరైజేషన్ విషయంలో సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు.

## ఇన్నోవేషన్ హబ్ కు స్థల పరిశీలన చేసిన కలెక్టర్



పార్వతీపురం, సెప్టెంబర్ 14(నిజం చెపుతాం ప్రతినిధి) : ఇన్నోవేషన్ హబ్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని స్థానిక ఎస్ వి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ పరిశీలించారు. ఇన్నోవేషన్ హబ్ నిర్మాణానికి సర్వే నం 249/1 లోని ఎ.1.34సెంట్లు స్థలాన్ని గుర్తించినట్లు ఆర్డీఓ కె.హేమ లత కలెక్టర్ కు తెలిపారు. స్థలం అనువైనదిగా ఉన్నందున విద్యార్థులకు ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ కోర్సు ప్రయోగశాల ఏర్పాటుచేసి సాంకేతిక ఆవిష్కరణలకు ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చుట్టూ పార్క్ అభివృద్ధికి చర్యలుచేపట్టనున్నట్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్ టి.వెంకట రమణ, గిరిజన సంక్షేమ శాఖ ఏఈ డి.గౌరు నాయుడు, కళాశాల కామర్స్ అధ్యాపకులు డి.వి.వి.ఎస్.గుప్త, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వి. రామ కృష్ణ, సర్వేయర్ కైలాసం, విఆర్ఓ గంగ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పెదబొండపల్లి గ్రామం లో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం



పార్వతీపురం,సెప్టెంబర్ 14(నిజం చెపుతాం ప్రతినిధి) :

పా ర్వ తీ పు ర ం నియోజకవర్గ ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర ఆదేశాల మేరకు, పచ్చదనం పరిశుభ్రత రెండవ విడత కార్యక్రమంలో భాగంగా పెదబొండపల్లి గ్రామం లో శనివారం ఉదయం తామర చెరువు ప్రధాన రోడ్డు గట్టు పైన టీడీపీ యువ నాయకులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ముందు గా రోడ్డు కు ఇరువైపులా పిచ్చి మొక్కలు ను, డొంకలను, తుప్పలను హనుమాను కాలని ప్రజలు పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో వంగపండు శ్రీను, యంట్రాపు ప్రవీణ్, చోడరపు చిరంజీవి, చుక్క సంతోష్,చుక్క ప్రభాకర్, కె. ప్రశాంత్, రత్న, దుర్గ ,పండు పాల్గొని మొక్కలను నాటారు.

## వాగు దాటాలంటే సాహసం చేయాల్సిందే



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (సెప్టెంబర్14 )

మొన్న కురిసిన భారీ వర్షానికి అమ్మవారి దారకొండ పంచాయితీ గల గ్రామాలకు గొల్లపల్లి తడకపల్లి, పెబ్బేంపల్లి,చేలక వీధి, దుర్గం, రైలు గడ్డ, జాజిపకలు, ఈ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు కనీసం నిత్యవసర సరుకులు తెచ్చుకోవడం కూడా వీలు లేకుండా వాగు అడ్డంగా ఉండి పోవడం ఉన్నపాటి రహదారి పూర్తిగా దెబ్బతిన్నాయి ఇలాంటి సమయంలో మా గ్రామాలకు ప్రభుత్వమే ఆదుకోవాలని మొరపెట్టుకుంటున్నారు అందుకు సంబంధిత అధికారులు ఆ గ్రామాలకు గుర్తించి వారికి బీటి రోడ్డు మరియు కాలువకి బ్రిడ్జి మంజూరు చేసి ఆ గ్రామ ప్రజలకు ఊరట కల్పిస్తారని నేను కోరుకుంటున్నాను ఆ గ్రామాలకు వెళ్లి రహదారి చామగేడ్డ నుంచి సుమారుగా 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి గ్రామాలకు ఈ రహదారి ద్వారా ప్రయాణం సాగిస్తున్నారు మధ్యలో కాలువ ఉంది వర్షాకాలం అయితే ఆ వాగు దాటులేక ఎంతటి ఎమర్జెన్సైనా ప్రాణుల అర చేతి పెట్టుకొని ఊర్లోనే ఉండిపోవాల్సి ఉంటుంది ఎందుకంటే వాగు దాటడానికి చాలా కష్టంగా ఉంటుంది అయినా కూడా రిస్కు చేసి ఎమర్జెన్సీ విషయంలో ఆస్పత్రికి వెళ్లాలన్న ఇలా వాగు దాటి రిస్క్ చేయవలసి ఉంటుంది. ఇలాంటి సమయంలో ప్రాణమే పోయే పరిస్థితి ఉంటుంది ఆదివారం నాడు కురిసిన వర్షానికి కొద్దిపాటి గ్రావెల్ రోడ్డుకి ఇరువైపులా ఉన్నటువంటి చెట్లు రోడ్డుమీద పడిపోయి రోడ్ కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి. అందుకు సంబంధిత అధికారులు ఆ గ్రామాలకు ప్రత్యామ్నాయంగా ఎమర్జెన్సీ విషయంలో రావుటకు పోవుటకు నిత్యవసర సరుకులు తెచ్చుకోవడానికి మార్కెట్ కి వెళ్లాలన్న ఇబ్బందికరంగా ఉంటుంది అందుకు రోడ్డు బ్రిడ్జి మంజూరు చేసే వరకు ప్రత్యామ్యంగా ఏర్పాటు చేయగలరు అని అధికారులకు కోరుకుంటున్నాను ముర్ల కోటేశ్వరరావులి. టీడీపీ మండల తెలుగు యువత అధ్యక్షులు జికె వీధి.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# చట్రాపల్లి గిరిజనులకు ప్రభుత్వం అండ ఉంటుంది

**బియ్యం,నిత్యావసర వస్తులతో పాటు చారీలు, లుంగీలు పంపిణి**

**మాజీ మంత్రి మాణికుమారి, రాష్ట్ర నాయకులు రమేష్, సుబ్బారావు**



నిజం న్యూస్ కూడా కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (సెప్టెంబర్ 14)

కొండచరియలు విరిగిపడడంతో ఇళ్లు, పశు సంపద, ఆస్తులు నష్టపోయిన చట్రా పల్లి గిరిజనులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి మత్యారాస మాణికుమారి రాష్ట్ర కార్యదర్శిలు కిల్లు రమేష్ నాయుడు, కొట్టగుల్లి సుబ్బారావు,రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోమేలి చిట్టిబాబు అన్నారు.శనివారం కార్యకర్తలతో కలిసి చట్రా పల్లి గ్రామానికిపరామర్శించించారు.పునరావాస కేంద్రాల్లో ఉన్న చట్రాపల్లి గిరిజన 37 కుటుంబలకు 5కేజీల బియ్యం, పప్పుదాన్యాలు, నూనె, నిత్యావసర వస్తువులు,చారీలు,లుంగీలు, అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్రాపల్లి గ్రామంపై కొండచరియలు విరుచుకుపడడం చాలా బాధాకరమన్నారు. ఓ మహిళ మృతి చెందడం, ముగ్గురు తీవ్రంగా గాయపడడం బాధాకరమైనా విషయమన్నారు.చాట్రాపల్లి గ్రామస్తులకు ప్రభుత్వం అన్నివిధాలగా సహాయ సహకారాలు,గ్రామంలో ప్రతి కుటుంబానికి పక్కా గృహం నిర్మించలని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తామన్నారు.అధిక వర్షాలకు ధ్వంసమైన రహదారులుపునరుద్దరించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.చట్రాపల్లి గిరిజనులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సీలేరు- జీకేవీధి ప్రధాన రహదారి పునరుద్ధరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయ న్నారు.కొండకు దిగువన ఇళ్లు నిర్మించుకోవడం వల్ల పెను ప్రమాదం జరిగిందన్నారు. భవి ష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రమాదంలేని స్థలాన్ని కేటాహించాలని జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో కొయ్యూరు మండల అధ్యక్షులు గిలిసింగి సత్య నారాయణ, కొర్ర బలరాం, ముక్కల మహేష్, కోర్రు రామూర్తి,సోమేలి రమణ మూర్తి, సన్యాసి రావు, ముక్కల కళ్యాణి, వెంకట లక్ష్మి, గంగరాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చాట్రాపల్లి ఘటనపై ప్రతి రోజు ప్రచురణలో ముఖ్యపాత్ర పోషించిన పాత్రికేయులకు అభినందనలు



కరాటే అసోసియేషన్ స్టూడెంట్స్ కోఫుకాన్ కరాటే క్లబ్ చీఫ్.ఇన్ స్ట్రక్టర్ ఎగ్జామినార్ బాకూరు పాండు రాజు నిజం న్యూస్ గూడెం కొత్తవిధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా(సెప్టెంబర్ 14)

జిల్లా కలెక్టర్ గారికి,పీఓ గారికి, అధికారులు అందరికి అలాగే సహాయక కార్యక్రమంలో పాల్గొన్న వారికి, ప్రత్యేకంగా గూడెం, చింతపల్లి మీడియ, ఎలక్ట్రికల్ మీడియా, జిల్లా మీడియా సభ్యులు అందరికి జరిగిన సంఘటన నుండి ఇప్పటికి మీడియా ద్వారా తెలియజేసి అందరు స్పందించి బాధితులు కుటుంబలకు ఆదుకునేలా ప్రకటన ద్వారా తెలియజేసిన ప్రెస్ క్లబ్ అందరికి పేరు పేరు కృతజ్ఞతలు ఈసందర్భంగా తెలియజేస్తున్నాను.జిల్లా కలెక్టర్ గారు ఉండటానికి స్కూల్ లొ వసతి ఏర్పాటు చేశారు కుటుంబ సభ్యులు చిన్న పిల్లలు తో ఉండటానికి ఇబ్బంది పడుతున్నారు. మోడల్ కొలని ఏర్పాటు చాలా టైమ్ పడుతుంది.

ఆ గ్రామం బాధితులకు ఉండటానికి త్వతాలిక నివాస గృహాలు ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయవలసింది గా కరాటే అసోసియేషన్ స్టూడెంట్స్ కోఫుకాన్ కరాటే క్లబ్ చీఫ్.ఇన్ స్ట్రక్టర్ ఎగ్జామినార్ బాకూరు పాండు రాజు కోరారు.

## చట్రాపల్లి బాధితుల కోసం అడగరాపల్లి గ్రామస్తులందరూ ఏకమై



గిరి గ్రామాలలో వెల్లివిరుస్తున్న మానవత్వం

నిజం న్యూస్ అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి( సెప్టెంబర్ 14 )

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని గత ఆదివారం కురిసిన భారీ కుంభవృష్టి వర్షాలకు జలప్రళయంలో తీవ్రంగా దెబ్బతిన్న చట్రాపల్లి గ్రామం పై గిరి గ్రామాలలో మానవత్వం వెల్లి విరుస్తుంది వరద ప్రభావంతో కొండ చర్యలు విరిగిపడి తీవ్రంగా దెబ్బతిన్న చట్రాపల్లి గ్రామం పై విరి గ్రామాలు స్పందిస్తున్నాయి ఈ మేరకు గూడెం కొత్త వీధి మండలం వంచుల గ్రామపంచాయతీ అడగరా పల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు మానవత్వంతో స్పందించి చట్రాపల్లి గిరిజన బాధితులను ఆదుకోవాలని లక్ష్యంతో తమ గ్రామంలో నుండి నిత్యవసర వస్తువులు ఆ ప్రాంతానికి తరలించి వారికి పంపిణీ చేశారు అంతేకాకుండా గ్రామస్తులందరూ చందాలు వేసుకొని ఆ గ్రామానికి ఆర్థిక సహాయాన్ని కూడా అందించడం జరిగింది ఇలా వివిధ ప్రాంతాల నుండి చట్టాపల్లి గ్రామానికి భారీ ఎత్తున గిరి గ్రామాలు ఉపాధ్యాయ సంఘాలు వివిధ పార్టీల నాయకులు వచ్చి వారికి తోచిన సహాయ సహకారాలు అందిస్తున్నారు.

## దారకొండ గుమ్మురేవుల దుప్పులవాడ పంచాయతీల్లో వరద నష్టం అంచనా

ఎంపీడీవో ఉమామహేశ్వరరావు బృందం

నిజం న్యూస్ అల్లూరి జిల్లా/ గూడెం కొత్త వీధి (సెప్టెంబర్ 14)

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం లోని దారకొండ గుమ్మరేవుల దుప్పుల వాడ గ్రామపంచాయతీలో ఇటీవల కురిసిన భారీ కుంభవృష్టి వర్షానికి తీవ్రంగా నష్టపోయిన గ్రామాలలో మండల అభివృద్ధి అధికారి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం పర్యటించింది అల్లూరి జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ ఆదేశాల మేరకు ఈ బృందం దెబ్బతిన్న గ్రామాలలో పర్యటించి అక్కడ జరిగిన నష్ట వివరాలను సేకరించారు ఇందులో భాగంగా దార్లగొంది గ్రామంలో రహదారులు డామేజ్ కావడం 10 ఎకరాల్లో పంట నష్టం జరగడం నిమ్మచెట్టు గ్రామంలో రోడ్లు తీవ్రంగా పాడవడం 17 ఎకరాలలో పంట నష్టం జరగడం గంగవరం గ్రామంలో బ్రిడ్జి కొట్టుకొని పోవడం 10 ఎకరాల్లో వరి పంట డామేజ్ కావడం అగ్రహారం బ్రిడ్జ్ కొట్టుకుపోవడం అక్కడ కూడా 15 ఎకరాల్లో పంట డామేజ్ కావడం చోడిరాయి బ్రిడ్జి కూడా కొట్టుకుపోవడం ఆరు ఎకరాల్లో పంట డామేజ్ కావడం మాదిగమల్లు బ్రిడ్జి కొట్టుకొని పోవడం వంటి వివరాలను సేకరించారు పూర్తిస్థాయిలో ఐదు ఇల్లు 25 ఎకరాల డామేజ్ ముసలి వీధిలో పది ఎకరాలు పూర్తిగా పోవడం రెండు జతల ఎద్దులు చనిపోవడం కమ్మరి తోటలో 20 ఎకరాలు క్రాప్ డామేజ్ కావడం వంటివి జరిగాయని ఇంకా పూర్తిస్థాయిలో సమాచారం సేకరించడం జరుగుతుందని ఎంపీడీవో తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి జే పాపారావు మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు ఏఈ ప్రాజెక్టు జి వి ఎస్ ప్రకాష్ కార్యదర్శి బి శ్రీనివాసరావు వెంకట్రావు సచివాలయ సిబ్బంది మరియు దారకొండ సర్పంచ్ ఎం రాజు గుమ్మిరెవల సర్పంచ్ కమలమ్మ దుప్పులవాడ సర్పంచ్ కె కుమారి ధారకొండ ఎంపీటీసీ మాడి రామన్న గుమ్మరేవుల ఉపసర్పంచ్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



## మూలగరువు నిర్వాసితులకు నిత్యవసర సామాగ్రీ పంపిణీ చేసిన తహసీల్దార్



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా( సెప్టెంబర్14)

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొండ చరియలు విరిగిపడి నష్టపోయిన ములగరువు నిర్వాసితులకు జిల్లా కలెక్టరు అదేశాల మేరకు మేరకు శనివారం మూలగరువు గ్రామానికి వెల్లి గ్రామంలో పదిహేను కుటుంబాలకు కూరగాయలు,నిత్యవసర సరుకులు తహసీల్దార్ కుమారస్వామి నిర్వాసితులకు అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో ఐదు ఇల్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని మరికొన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయని తెలిపారు.బాధితులకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఒకొక్క కుటుంబానికి ఐరవై ఐదు కేజీల బియ్యం,కూరగాయలు, దుస్తులు, దుప్పట్లు,నిత్యవసర సరుకులు, వంట సామాగ్రి పంపిణీ చేసామన్నారు.గ్రామంలో త్రాగునీరుకు ఇబ్బందులేకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ సూరిబాబు,ఆర్ఐ మహదేవ్,వీఆర్వో సత్యనారాయణ,వీఆర్ఏ సూర్యనారాయణ పాల్గొన్నారు.

## చాట్రాపల్లి ఘటన బాధితులకు జీకే విధి తెలుగుదేశం నాయకులు ఆర్ధిక సహాయం



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (సెప్టెంబర్ 14)

ఈ రోజు అనగా శనివారం నాడు జి. కె. వీధి మండల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు మండల పార్టీ అధ్యక్షులు ముక్కలి రమేష్ ఆధ్వర్యంలో జి. కె. వీది మండలం గాలికొండ పంచాయతీ ఛట్రా పల్లి గ్రామానికి మొన్న జరిగిన వరద బీభత్సం వల్ల జరిగిన ప్రాణానష్టానికి, పశువుల నష్టానికి, గృహాల నష్టానికి వారికి పరామర్శించడం జరిగింది. వారితో మాట్లాడి వారికి మనోధైర్యం నింపడం జరిగింది. వారికి మండల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు 7000/-రూపాయలను ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రాధానకార్యదర్శి పొత్తురు కొండలరావు, యూనిట్ ఇంచార్జీలు గంటా నళిని కృష్ణ, వాడేలు పండు రాజు, యూనిట్ ఇంచార్జులు లింగమూర్తి, సీనియర్ నాయకులు మొట్టడం రాజారావు, డోంబోరి చిట్టిబాబు, రామరావు, బోయిన రామరావు, కార్యకర్తలు, గ్రామస్థులుం పాల్గొన్నారు.

## చట్రపల్లి గ్రామ బాధితులకు ఆర్థిక సహాయం



నిజం న్యూస్ గూడెం కొత్తవిది మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా( సెప్టెంబర్ 14)

శుక్రవారం గూడెం మండలం గాలికొండ పంచాయతీ చట్రపల్లి గ్రామ బాధితులకు మూడు లక్ష లు రూపాయలు విలువ చేసే దాదాపు అన్ని నిత్యవసరాలు సరుకులు,వండుకొనే సామాగ్రి,తినుబండారాలు వస్తువులు,బట్టలు, 50 సిమెంట్ రేకులు చట్రపల్లి బాధితులా కుటుంబలకు ఒక వ్యాన్ లో వేసుకొని వెళ్లి ఇచ్చి మనో ధైర్యం గా ఉండండి అని భరోసా ఇచ్చి కుటుంబ సభ్యులకు పర్మార్చించి దాతలు ఇచ్చిన సేకరించిన వస్తువులు చింతపల్లి,పాడేరు, జి మాడుగుల సంబందించిన సహాయం చేసిన గ్రామస్తులు దాతలు ఇచ్చిన మొత్తం కలిపి ఇవ్వడం జరిగింది అని కరాటే క్లబ్ చీఫ్. ఇన్ స్ట్రక్టర్ బాకూరు పాండు రాజు తెలిపారు. నాలుగు రోజులు నుండి ఉద్యోగా సంఘాల నాయకులు లోచలి రామకృష్ణ గారు, మూర్ల వెంకటరమణ, మన్యం గాయకుడు దుడ్డు సత్యనారాయణ, బి వై సి నాయకులు రాజన్, టీడీపీ నాయకులు రిమెల ఆనంద్,గుర్రం సోమరాజు, అర్జున్ సతీష్, దూరి రామకృష్ణ, మూర్ల ప్రకాష్, బీజేపీ నాయకులు వాసుపరి శ్రీను గారు ఇతర సభ్యులు అందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను.. ప్రస్తుతం త్వత్వాలిక ఉండటానికి నివాసం గృహాలు చాట్రాపల్లి గ్రామస్తులు అందరికి ఏర్పాటు చెయ్యాలి అని కరాటే క్లబ్ చీఫ్. ఎగ్జామినార్ శ్రీ " బాకూరు పాండు రాజు తెలిపారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# హెూం గార్డ్, అధికారి నుండి ఉన్నత అధికారులకి అభినందనలు తెలిపిన సీపీ



రామగుండం సెప్టెంబర్ 14 ,నిజం న్యూస్. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధి ధర్మారం, జలపల్లి,పెద్దపల్లి మండలాల పరిధిలలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కోసం తెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క, మంత్రివర్యులు దుద్దిల్లా శ్రీ శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపి వంశీ , ఎమ్మెల్యే లు, ఈరోజు పెద్దపల్లి జిల్లాలో పర్యటించారు. వారి పర్యటన సందర్భంగా భద్రత పరమైన ఏర్పాట్ల,వాహనాల పార్కింగ్, సభకు వచ్చే మార్గాలపై,డిప్యూటీ సీఎం గారు పర్యటించే ప్రాంతాలలో పూర్తిస్థాయిలో నిఘా, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లకు అవసరమైన చర్యలు, ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పలు ప్రాంతాల నుండి బహిరంగ సభకు వచ్చే వాహనాలకు,ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా,పర్యటన సజావుగా సాగేలా కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు నిర్వహించిన పోలీస్ సిబ్బందికి, అధికారులకు,స్పెషల్ పార్టీ సిబ్బంది,బీడీ టీం సిబ్బంది కి కాన్వాయ్ సిబ్బందికి రామగుండం పోలీస్ కమీషనర్,ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజీ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# బతుకమ్మ ఘాట్ క్రికెట్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



సిరిసిల్ల, సెప్టెంబర్ 14(నిజం చెపుతాం) సిరిసిల్ల పట్టణంలోని బతుకమ్మ ఘాట్ వద్ద బతుకమ్మ ఘాట్ క్రికెట్ క్లబ్(బిజీసీసీ) సర్వ సభ్య సమావేశం నిర్వహించి నూతన కార్యావర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలో అధ్యక్షుడుగా కొండికొప్పుల రవి,ప్రధాన కార్యదర్శిగా జంగిటి మధు ఉపాధ్యక్షుడుగా మరాఠి అజయ్ కుమార్,కోశాధికారిగా తాడూరి శ్రీనివాస్,సోషల్ మీడియా కన్వీనర్ గా పారిపెల్లి రవికుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇట్టి ఎన్నికకు ఎన్నికల అధికారులుగా దూస మధు, మారుపాక రాజులు వ్యవహరించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు అంజన్ రెడ్డి, చంద్రం, సుమన్, గంగయ్య, సురేష్, నాగరాజు, శ్యామ్, శ్రీనివాస్, రవీందర్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

# విష జ్వరంతో బాలిక మృతి



ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 14(నిజం చెపుతాం) విష జ్వరంతో బాలిక మృతి చెందిన ఘటన సిరిసిల్ల జిల్లాలో నెలకొంది. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఓ బాలిక విష జ్వరంతో మృతి చెందింది. బంధువుల సమాచారం ప్రకారం మైదాం శెట్టి మల్లికార్జున్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడి పెద్ద కూతురు నక్షత్ర హాసిని (వయస్సు 13 సం )కి బుధవారం విష జ్వరం వచ్చింది. స్థానిక ఆర్ఎమ్ పి దగ్గర వైద్యం చేయించిగా నయం కాలేదు.ఆ తరువాత సిరిసిల్ల, కరీంనగర్ హాస్పటలలో చూపించిన నయం కాకపోవడంతో హైద్రాబాద్ లోని ఒక ప్రయివేట్ ఆసుపత్రి లో చేర్పించారు.బాలిక చికిత్స పొందుతు శనివారం రోజున మరణించింది.. ఈ వార్తతో ఉపాధ్యాయులలో , ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో విషాదఛాయలు అలుముకున్నాయి

# డా. కొప్పుల విజయ్ కుమార్ కు అరుదైన గౌరవం

## " వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ " లో చోటు దక్కించుకున్న కొప్పుల విజయ్ కుమార్



షేర్ లింగంపల్లి కొండాపూర్ డివిజన్ సెప్టెంబర్ 14 శనివారం( నిజం చెపుతాం న్యూస్ ) న్యూ హఫీజ్ పెట్ ప్రేమ్ నగర్ ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి చైర్మన్ మొహమ్మద్ బషీరుద్దీన్ మాట్లాడుతూ... బెంగుళూరు : సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ఛైర్మెన్ డా. కొప్పుల విజయ్ కుమార్ కు ప్రపంచ స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. శనివారం సెప్టెంబర్ 14 వ తేదిన ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ అకాడమీ, న్యూఢిల్లీ ఆధ్వర్యంలో, బెంగుళూరులోని సేవా సదన్ ఆడిటోరియంలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రియాలిటీ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ చైర్మన్ డా. రాబర్ట్ ఇమ్మన్యుయేల్, డిప్యూటీ చైర్మన్ డా. శ్రీనివాస్, ప్రెసిడెంట్, డా. ఏ. పి. శ్రీనాథ్, ఇంటర్నేషనల్ టెక్నీకల్ ఆఫీసర్ అనంతన్ కుపుసామి, డైరెక్టర్ డా. ఆర్. సెల్వం చేతుల మీదుగా అత్యంత విలువైన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ ను డా. కొప్పుల విజయ్ కుమార్ అందుకున్నారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ రియాలిటి ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ అకాడమీ, న్యూఢిల్లీ వారి ద్వారా సెప్టెంబర్ 14 న బెంగళూరులో జరిగిన కార్యక్రమంలో " వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ " తీసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. తాను చేసిన ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు, న్యాయ సేవా కార్యక్రమాలు చేసినందుకు గుర్తించి 16 దేశాల కమిటీ సభ్యుల ద్వారా తనను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఇంతటి గొప్ప అవార్డు రావడానికి తానకు ఎన్నో శ్రమలు, ఇబ్బందులు, భాదలు ఎదురైనా, వాటిని తట్టుకొని నిలబడి, సామాజిక, న్యాయ సేవల్లో అలుపెరగని పోరాటం చేయడమే ఇందుకు కారణం అన్నారు. మనము చేసే మంచి పనులే మనకు మార్గదర్శకాలు అని అన్నారు. నా వెంట కష్ట, సుఖాల్లో తోడుగా ఉన్న నా కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అమ్మ, నాన్నలు ప్రోత్సాహం, సహకారం చాలా ఉందని అన్నారు. ఈ అవకాశం రావడానికి సహకరించిన న్యాయ విభాగం మిత్రులకు, అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు..

# అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎనీమియా నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

గంబీరావుపేట, సెప్టెంబర్ 14(నిజం చెపుతాం)గర్భిణులు, బాలింతలు, పిల్లలు పోషకాహారం తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఎనీమియా నిర్ధారణ పరీక్షల ప్రత్యేక శిబిరాలు ఈరోజు జిల్లా వ్యాప్తంగా ప్రారంభం కాగా, గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎనీమియా నిర్ధారణ పరీక్షలు చేపడుతున్న తీరును పరిశీలించారు. ముందుగా పరీక్షల కోసం ఎందరు వచ్చారో ఆరా తీసి, వివరాలు నమోదు చేసిన రిజిస్టర్లను తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలకు పరీక్షలు చేస్తుండగా పరిశీలించారు. లింగన్నపేట పీ హెచ్ సీ లో ఎందరి పరీక్షలు చేశారో వైద్యుడిని అడిగి తెలుసుకున్నారు. 108 మందికి ఎనీమియా నిర్ధారణ పరీక్షలు చేశామని కలెక్టర్ దృష్టికి పీ హెచ్ సీ వైద్యుడు వేణుగోపాల్ రెడ్డితీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. గర్భంలో బాలింతలు మీ మీ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతినెల పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. రక్త శాతం తక్కువ ఉన్న వారుమందులు, పండ్లు, డ్రైఫ్రూట్ తీసుకోవాలని పేర్కొన్నారు.అనంతరం పీ హెచ్ సీ ఆవరణ, ల్యాబ్, మందులగది, ఇన్ పేషెంట్ గదులను, అలాగే డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు చేస్తుండగా పరిశీలించారు. ముగ్గురికి పరీక్షలు చేయగా అందరికీ నెగిటివ్ వచ్చినట్లు వైద్యులు తెలిపారు. పీ హెచ్ సీ ఆవరణను గ్రామపంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయించుకోవాలని వైద్యుడికి కలెక్టర్ సూచించారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న నేపథ్యంలో దవాఖానకు వస్తున్న అందరికీ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని వివరించారు. డెంగ్యూ నిర్ధారణ కిట్లు ఎన్ని ఉన్నాయో ఆరా తీశారు. ఏమైనా మందులు, నిర్ధారణ పరీక్షల కిట్లు అవసరం ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇక్కడ వైద్య సిబ్బంది అంగన్వాడి సిబ్బంది ఉన్నారు.



### తాత్కాలిక రోడ్డు పనుల పరిశీలన..

సిద్దిపేట- కామారెడ్డి ప్రధాన రహదారి మార్గం లోని లింగన్నపేట-గంభీరావుపేట మధ్యలో మానేరుపై నిర్మిస్తున్న హై లెవెల్ వంతెన వద్ద తాత్కాలిక రోడ్డు పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తనిఖీ చేశారు. వాహనదారులకు ఇబ్బంది కాకుండా రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని ఆర్ అండ్ బి శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం గంభీరావుపేటలోని చెరువును పరిశీలించారు.

# అధికారుల పేరుతో సైబర్ నేరగాళ్లు చేసే ఫోన్ కాల్స్ పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- కొత్త నంబర్స్, ఇంటర్నేషనల్ నంబర్స్ నుండి వచ్చే కాల్స్ పట్ల తస్మాత్ జాగ్రత్త**

**- సైబర్ నేరాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి పిర్యాదు చేయండి**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

సిరిసిల్ల, సెప్టెంబర్ 14(నిజం చెపుతాం)పెరిగిన సాంకేతిక పరిజ్ఞానికి అనుగుణంగా సైబర్ మోసగాళ్లు వివిధ రూపాల్లో ప్రజలను బురిడి కొట్టించి డబ్బులు దండుకుని మోసాలకు పాల్పడుతున్నారని పోలీసులమని,ఇతర శాఖల అధికారులమని సైబర్ నేరగాళ్లు ఏదో ఒక నెంబర్ నుంచి ఫోన్ చేయడం, మీరు లేక మీ కుటుంబ సభ్యులు ఏదో కేసులో ఇరుక్కున్నారని బెదిరించడం, డబ్బులు డిమాండ్ చేయడం, లేక సైబర్ నేరాలకు పాల్పడేందుకు వ్యక్తిగత వివరాలు అడగడం, లేదంటే నెంబర్ బ్లాక్ అవుతుందని దబాయించడం వంటి కేసులు పెరిగిపోయాయిని ఈలాంటి ఫోన్ కాల్స్ కు, గుర్తు తెలియని వ్యక్తులు చెప్పే మాటలు, ఫోన్ లకు వచ్చే మెసేజ్ లకు, లింక్ లకు స్పందించవద్దని ఎస్పీ సూచించారు. సైబర్ నేరగాళ్లు రోజుకోరకంగా మోసాలకు పాల్పడుతున్నారని, ఫేక్ ఫోన్ కాల్స్ కు స్పందించకపోవడమే మంచిదని, ఇంటర్నేషనల్ కాల్స్, కొత్త నంబర్ల నుంచి ఫోన్ వస్తే అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అజ్ఞాత వ్యక్తుల నుంచి డ్రగ్స్ పార్శిళ్ల పేరుతో ఫోన్ కాల్స్ కానీ, ఐవీఆర్ కాల్స్ వస్తే వాటికి అసలే స్పందించవద్దన్నారు. వారికి ఎలాంటి వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని, డ్రగ్స్ కేసు అని, ఉగ్రవాదులతో సంబంధాలని బెదిరించగానే భయపడి డబ్బులు బదిలీ చేయొద్దని సూచించారు.ఒకవేళ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నంబర్ 1930 ఫోన్ చేయాలని కోరారు. లేదంటే స్థానిక పోలీస్ స్టేషన్ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు.



### తీసుకోవలసిన జాగ్రత్తలు:-

మీకు లాటరి, లోన్ వచ్చిందని, కాల్ గాని మెసేజ్ గాని వచ్చిందా ?.. ఆశపడకండి, అనుమానించండి. వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయడం లేదా %చీజ్రా% పోర్టల్ https://cyber-crime.gov.in లో ఫిర్యాదు చెయ్యండి.చైన్ మార్కెటింగ్(గొలుసుకట్టు) మోసాలు ,ఏదైనా కంపెనీ పేరుతో ముందుగా మీరు కొంత డబ్బు కట్టి జాయిన్ అవ్వండి ఆ తరువాత అందులో మరో ముగ్గురిని జాయిన్ చేయిస్తే మీకు లైఫ్ లాంగ్ ఇన్కమ్ ఉంటుంది అని చెప్పి మోసం చేస్తారుఅపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ లిఫ్ట్ చెయ్యకండి, చేస్తే వాళ్ళు నగ్నంగా ఉండి, మీకు చేసిన వీడియో కాల్ రికార్డు చేసి, మిమ్మల్ని బెదిరించి డబ్బులు లాగేస్తారు.వేలల్లో పెట్టుబడి లక్షల్లో లాభాలు అంటూ వచ్చే వాట్సాప్, టెలిగ్రామ్ ప్రకటనలను నమ్మకండి.తక్కువ డబ్బులు పెట్టినప్పుడు లాభాలు ఇచ్చి ఎక్కువ మొత్తంలో డబ్బులు పెట్టినప్పుడు డబ్బులు ఇవ్వకుండా మోసం చేస్తారు. మీకు ఉద్యోగం ఇస్తాం అంటూ మెసేజ్ చేసి, మిమ్మల్ని డబ్బులు కట్టమంటున్నారు అంటే వాళ్ళు సైబర్ మోసగాళ్ళు అని గ్రహించండి."ఇంస్టాగ్రామ్" లో మీకు తెలిసిన వ్యక్తి ఫోటో వుండి మిమ్మల్ని డబ్బులు పంపమని అడుగుతున్నాడా? మరి ఆ మెసేజి మీకు తెలిసిన వ్యక్తే పంపాడా? తెలుసుకోండి, మోసపోకండి.సోషల్ మీడియాలో ప్రకటనలు చూసి పెట్టుబడి పెట్టకండి, కొంచెం ఆగి ఆలోచించండి, అది సైబర్ మోసం కూడా కావచ్చుమీ ప్రమేయం లేకుండా మీకు ఓటీపీ వస్తే దాన్ని ఎవరికీ చెప్పకండి. అది సైబర్ నేరగాళ్ల ఎత్తుగడ అయివుండవచ్చు

# కామ్రేడ్స్ సీతారాం ఏచూరికి ఘన నివాళులు అర్పించిన సిపిఎం నాయకులు

దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 14 (నిజం న్యూస్): దేశంలోని ప్రజాస్వామ్య శక్తుల్ని, లౌకిక శక్తుల్ని ఐక్యం చేయడం కొరకు సీతారాం ఏచూరి అహర్నిశలు కృషి చేశారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డిజి జాన్ వెస్లీ సాగర్, వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్ అన్నారు. ఆదివారం తెలంగాణ సిపిఎం కామ్రేడ్స్ నాయకులు డిల్లీలో కామ్రేడ్ సీతారాం ఏచూరి భౌతికాయానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మాట్లాడుతూ సీతారాం భారతదేశంలోని కమ్యూనిస్టులకే కాదు ఈ దేశంలోని వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకికశక్తులందరికీ స్పూర్తిప్రదాత అన్నారు. పార్లమెంటు సభ్యుడిగా ఆయన చేసిన ఉపన్యాసాలు దేశాభివఅద్ధికై అందులో తపన, ప్రజలందరి ఐక్యతకోసం ఆయన కఅషి చిరస్థాయిగా ఉంటాయన్నారు. అంతర్జాతీయంగా కూడా ఒక గొప్ప మార్క్సిస్టుగా గుర్తింపు పొందినటువంటి వ్యక్తి సీతారాం అన్నారు. అనేక దేశాల కమ్యూనిస్టు పార్టీల నాయకులు ఆయనతో చాలా సన్నిహిత స్నేహ సంబంధాలను కలిగి ఉండేవారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆయనకు ఎంతో అనుబంధముందన్నారు. హైదరాబాద్లో బాల్యం, విద్యాభ్యాసం గడిచిందని, విజయవాడలో కూడా కొంతకాలం



ఉన్నారని తెలిపారు. 2024 మేలో జరిగిన ఎన్నికల్లో 3రోజులపాటు విజయవాడతో సహ పలు జిల్లాల్లో సభల్లో పాల్గన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డిజి, జాన్ వెస్లీ, సాగర్, వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి భాస్కర్, నాయకులు బాల్ రెడ్డి, సాంబశివ, నాగరాజ్ ఇతర తెలంగాణ కామ్రేడ్స్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ సభ్యత్వ కార్యశాల ప్రారంభం



కోనరావుపేట, సెప్టెంబర్ 14(నిజం చెపుతాం ) కోనరావుపేట మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు గొట్టే రాంచందర్ ఆధ్వర్యంలో జిల్లా పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ సభ్యత్వ కార్యశాలను శనివారం రోజున ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ క్రియశీలక సభ్యత్వం పొందడానికి కనీసం వందకు తగ్గకుండా సభ్యత్వలు చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డవేణి గోపి హాజరయ్యారు.వారు మాట్లాడుతూ ప్రతి బూత్ లో రెండు వందలకు తగ్గకుండా సభ్యత్వలు చేయలని సూచించారు. బీజేపీ ప్రపంచంలనే అతి పెద్ద పార్టీ గా అవతరించనుందని,ఏ పార్టీ కి లేని ఆదరణ బీజేపీ పార్టీకి ఉందని,అన్ని మండలాల కన్నా కోనరావుపేట లో అధిక సంఖ్యలో సభ్యత్వలు చేయాలనీ సూచించడం జరిగింది. ఈ సభ్యత్వ కార్యక్రమంలో నాయకులు బొల్లారం తిరుపతి, మిర్యాల్కర్ బాలాజీ, జింక వెంకట్,మాజి ఎంపీటీసీ రవీందర్ గౌడ్,మాజీ సర్పంచ్ అనిల్, మోతుకు మోహన్,కూస సురేష్, బెంద్రపు శ్రీనివాసరెడ్డి,బైరాగోని సురేష్,చింతల పర్శరాములు, కుమ్మరి దిలీప్, రాము,దుర్గామ్ తిరుపతి,రాంరెడ్డి,ఎల్లమ్మల తిరుపతి,ముస్నామ్ శ్రీను,జెట్టి విజయ్,బొంగు రవీందర్, లచ్చిరెడ్డి, పాకా మహేష్, జైహింద్ రెడ్డి,సాయి, శంకర్ తదితరులు పాల్గొన్నారు

# వినాయక నిమజ్జనాల్లో జాగ్రత్తలు పాటించాలి...

**- యువకులు పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణంలో గంగమ్మ ఒడికి చేర్చాలి.**

**- నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.**



మహేశ్వరం, సెప్టెంబర్ 14 నిజం, న్యూస్ ప్రతినిధి:మహేశ్వరం నియోజకవర్గంతో పాటు యావత్ తెలంగాణలో జోరుగా సాగుతున్న మహా గణపతుల నిమజ్జనాల్లో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. యువకులు తప్పకుండా పోలీసు వారి సూచనలు నిబంధనలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జులూస్ తో పాటు స్వామి వారి ఊరేగింపులో టపాసులు కాల్చేటప్పుడు వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా, ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని యువతకు ఆయన సూచించారు.నవరాత్రులు ఎంతో నిష్టతో చేసి శోభాయాత్రలో మద్యం సేవించి రావటం చేయరాదని అన్నారు. మంచి ఆధ్యాత్మిక చింతనతో బొజ్జ గణపయ్యను వీడ్కోలు పలకాలని ఆయన సూచించారు.ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా క్రమశిక్షణతో క్యూ నిబంధనలు పాటించాలని ఆయన కోరారు.చెరువులు, హుస్సేన్ సాగర్ తీరాన తెలంగాణ ప్రభుత్వం నిమజ్జనాలకు అన్ని ఏర్పాట్లు చేస్తుందని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుందని ఆయన చెప్పారు. ప్రజలు సంయమనం పాటించి వినాయక నిమజ్జనాలను జరుపుకోవాలని ఆయన కోరారు.

# ఘనంగా ఏకదంతునికి పూజలు...

గండిపేట్, సెప్టెంబర్ 14 (నిజం చెపుతాం): గణేష్ నవరాత్రులు పురస్కరించుకొని లంగర్ హౌస్ లోని హనుమాన్ దేవాలయం లో స్థానిక బాలలు ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరునికి ఘనంగా పూజలు నిర్వహించారు. విద్యార్థులు అభిరామ్ తివారి, హరి వర్షిత్, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా ప్రశాంత్ నగర్ లోని గణేష్ మండపంలో రావుస్ అకాడమీ చైర్మన్ మహేందర్ ఆధ్వర్యంలో పూజలను నిర్వహించారు ఈ పూజల లో పలువురు చిన్నారి భక్తులు పాల్గొన్నారు.



# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం...

**- టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మునావత్ వీరా నాయక్.**

మహేశ్వరం, సెప్టెంబర్ 14 నిజం, న్యూస్ ప్రతినిధి:గంగారం తండాకు చెందిన మునావత్ గన్యా ఆకస్మికంగా మరణించడంతో విషయం తెలుసుకున్న గంగారం టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మునావత్ వీరా నాయక్ ఆయన చేతుల మీదుగా 15 వేల రూపాయలను మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఠాగూర్, పాండు, రవీ గ్రామస్తులు పాల్గొన్నారు.



# మృతి చెందిన కుటుంబానికి 50కేజీ ల బియ్యం పంపిణి



నల్లబెల్లి మండల రిపోర్టర్ సెప్టెంబర్ 14(నిజం న్యూస్ ) నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామానికి చెందిన మాజీ వార్డ్ సభ్యులు సముద్రాల రాజేందర్ సుధాకర్ తల్లి కొమురమ్మ మృతి చెందగ ప్రియతమ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి ఆదేశాలమేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 50కేజీ ల బియ్యం పంపిణి చేసినారు ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాలఅశోక్ నారక్కపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీపతి సుమన్ గౌడ్ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు శివ బిసి సెల్ అధ్యక్షులు అడిచర్ల శ్రీనివాస్ మాజీ ఉప సర్పంచ్ కేతే రాజేందర్ మాజీ వార్డ్ సభ్యులు చెన్నమళ్ళ నరసింహ రాములు కోడూరు లింగమయ్య నాయకులు సూరబోయిన రాంబాబు ఉప్పుల మహేష్ పెసరు కుమారస్వామి వైనాల రాజేష్ మాడుగుల చంద్రమోగిలి సిద్ద రాంబాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్ర ను విజయ వంతం చేయాలి

## - జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి




చెన్నరావుపేట రిపోర్టర్ 14(నిజం న్యూస్ )దక్షిణ తెలంగాణ ఉద్యమ కారుల చైతన్య యాత్ర ను విజయ వంతం చేయాలని వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు అందరు సోమవారం జరిగే బైక్ ర్యాలీకి అధిక సంఖ్యలో ఈ క్రింది మండలల ఉద్యమకా రులు పాల్గొలని కోరారు నెక్కొండ, చెన్నారావుపేట, దుగ్గొండి, నల్లబెల్లి ఖానాపూర్,నర్సంపేట, అన్ని మండల ఉద్యమకారులు సోమవారం 16 తేదీన ఉద యం 9 గంటలకు నర్సం పేటలోని అంబెడ్కర్ సెంటర్లలో హాజరై బైక్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

# గణపతి మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం



డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి మరిపెడ సెప్టెంబర్ 14 నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కేంద్రంలోని శ్రీ రామవిల్లాస్ సందు లోని శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి గణేష్ మండపం వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రుల ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మహాగణపతిని భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల సంతోషంగా నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఆకుల సోమన్న , రాంపల్లి శివ రాజ్ ,గణేష్ , బీరవెల్లి శ్రీను, బీరవెల్లి ఉమా , బీరవెల్లి నవీన్ , సంతోష్ , ఆకుల సాయి చరణ్ , నితీష్ , రవి , ప్రతాపని నాగరాజు, ప్రతాపని శివ కార్తీక్, ప్రతాపని ఉదయ్ కిరణ్, నిఖిల్ , బానోత్ శ్రీకుమార్ ,రాంపల్లి మాధవి, రాజ్యలక్ష్మి ,పుష్పనీలా, స్వాతి, ఆకుల విజయ, వైష్ణవి ,తదితరులు పాల్గొన్నారు

# ముంపు ప్రాంతాలలో కొనసాగుతున్న వైద్య శిబిరాలు




డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ సెప్టెంబర్ 14 నిజం న్యూస్ మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో మండలం లో వరద ముంపు గ్రామలైన సీతారాం తండ, బాలిం ధర్మారం,ఉల్లేపల్లిల లో మరియు వీరారం గ్రామం లో మరియు మరిపెడ మున్సిపాలిటీ కొత్త తండాలో వైద్యశిబిరాలు నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాల్లో మొత్తం 150మందికి పరీక్షించి మందులు పంపిణీ చేయడం జరిగింది. ప్రజలు ఈ సీజన్ లో పరిసరాల పరిశుభ్రత పాటించాలని, దోమలు, ఈగలు ఇంటి పరిసరాల్లో లేకుండా జాగ్రత్త పడాలని, జ్వరాలు ఏమైనా వస్తే స్థానిక వైద్య సిబ్బందికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి ,పల్లె దవాఖాన సిబ్బంది అఖిల,సిరి, సూపెర్వైసోర్స్ కృష్ణ,లక్ష్మి కుమారి నర్సయ్య, ఏఎన్ఎంఎస్, తులసి,పద్మ రాములమ్మ,ఝాన్సీ,ఆశాలు తదితరులు పాల్గొన్నారు

# 108 సిబ్బందికి విజయవంతం ముగిసిన రెండు రోజుల శిక్షణ తరగతులు





నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 14(నిజం న్యూస్ ) ఈ ఎం ఆర్ ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ ఆధ్వర్యంలో కొత్తగూడెం రైతు వేదిక లో 108 పైలట్, ఈ ఎం టి లకురెండు రోజుల పునః శిక్షణ కార్యక్రమం ను నిర్వహించినట్లు మహబూబాబాద్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ నాగేందర్, ఈ ఎం ఈ బత్తిని మహేష్ తెలిపారు ఈ శిక్షణ కాలం లో పైలట్ లకు అంబులెన్సు వాహనం పై పూర్తి అవగాహన తో పాటు వాహన కె ఎం పి ఎల్ ఏలా పెంచాలో తెలిపారు, అలాగే ఈ ఎం టి లకు ఇన్స్ట్రక్టర్ అరుణ్ ఆపద సమయం లో క్షతగాత్రులు 108 కి ఫోన్ చేసినప్పుడు ఏ జబ్బు కు ఏలా ట్రీట్మెంట్ ఇవ్వాలో పీ పీ టీ ద్వార అర్ధ వంతంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఈ సి జి పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వివిధ జిల్లాల ఈ ఎం ఈ లు, పైలట్ లు, ఈ ఎం టి లు పాల్గొన్నారు.

# ధేశ సమగ్రతను కాపాడే పార్టీ బీజేపీ...



తొర్రూర్ సెప్టెంబర్ 14 (నిజం న్యూస్)భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సభ్యత్వ నమోదు సమీక్షా సమావేశం ఈరోజు తొర్రూరు పట్టణంలో స్థానిక పార్టీ కార్యాలయంలో తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ సభాధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈసమీక్షా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సభ్యత్వ నమోదు పై సమీక్ష నిర్వహించారు అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధేశ సమగ్రతను కాపాడే పార్టీ బీజేపీ మాత్రమేనని, ప్రపంచంలో అత్యదిక సభ్యులు కలిగిన పార్టీగా బీజేపీ ఆవిర్భవించింది అని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలోఈ దేశాన్ని అభివృద్ధిలో, ప్రజ సంక్షేమంలో ప్రథమ స్థానంలో నిలపడానికి భారతీయ జనతా పార్టీలో సభ్యులమై వికసిత భారతన్ని నిర్మిద్దాం, రాబోయే రెండు నెలలు కార్యకర్తలందరూ కష్టపడి సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని చేరుకోవాలని పిలుపునిచ్చారు, కింది స్థాయిలో ప్రజాప్రతినిధులను గెలిస్తేనే పార్టీ బలం పెరుగుతుంది, ప్రజలను నేరుగా కలిసే అవకాశం ఉన్న సమయం సభ్యత్వనమోదు కార్యక్రమం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించడం ద్వారా పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీని మరింత బలోపేతం చేసుకోవచ్చని, దానికి పార్టీ సభ్యత్వాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. బీజేపి విజయవంతం కోసం కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ఈసమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సభ్యత్వ నమోదు జిల్లా సహ ప్రముఖ్ దొంగరి మహేందర్, నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్,, తొర్రూరు రూరల్ మండలం అద్యక్షుడు బొచ్చు సురేష్, కస్తూరి పులేందర్, శక్తి కేంద్రం ఇంచార్జీలు మరియు సహా ప్రముఖ్ లు పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య,రాయపురం రాజకుమార్,కాగు నవీన్,గట్టు రాంబాబు,వినయ్ శర్మ,పప్పుశెట్టి సంతోష్,కుమ్మరికుంట్ల శివ, శ్రీకాంత్, భాస్కర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అన్నదాన కార్యక్రమం...

- వివిధ రకాల వంటకాలు తయారుచేసిన కాలనీ వాసులు.
- ఐకమత్యాన్ని చాటిన ప్లెక్సీ
- హాజరైన నాయకులు, అధికారులు
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న యుగేందర్ రెడ్డి, పెండ్లి రఘువీరారెడ్డి, గునిగంటి కమలాకర్.
- సాల్వాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు.



చిన్నగూడూరు,నిజంచెపుతాం, సెప్టెంబర్ 14:మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలోని చిన్నగూడూరు మండల కేంద్రంలోని బొడ్రాయి వీధిలోని శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. శనివారం వినాయకుని దగ్గర ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు వివిధ వంట రకాలను తయారుచేసి అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కాలనీవాసులంతా కలిసి ఐక్యమత్యంతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి భక్తులకు గ్రామస్తులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు యుగంధర్ రెడ్డి, మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అన్నదానమే మహాదానంఅన్ని ధానాల్లో కల్ల అన్నదానం మిన్న అని అన్నారు. దైనాందిక జీవితంలో భక్తి పరంపర కొనసాగాలని కోరారు. దీంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలి అని అన్నారు. నవరాత్రులో భాగంగా ప్రతియేటా నిర్వహించే అన్నదానం చేయ్యడం అభినందించతగ్గ విషయమని కాలనీ వాసులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఝాన్సీ,సీనియర్ నాయకులు దశరథం,సీనియర్ జర్నలిస్ట్ గాడి పెల్లి శ్రీశైలం, దొంగరి నరసయ్య,వీరభద్రం,చిన్నగూడూరు మండల నాయకులు బిక్కు నాయక్,మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న,ఉత్సవ కమిటీ సభ్యులు బోయిని యాకన్న ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి దాసరి రాజు ముదిరాజ్, మేఘ్య,ఉపాధ్యక్షులు వెంకటియ్య, గౌరీషా,వెంకట్ రాములు,పసనాది వెంకన్న, మాచర్ల వీరన్న,రాంబాబు,యాకన్న,రమేష్, షేక్ రహీం పాషా,కళాకారుడు సైదులు, కళ్యాణ్,దుర్గ,ఉదయ్,భక్తులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ జగన్నాథం పిచ్చమ్మల కుటుంబాన్ని పరామర్శ




తోరూర్ సెప్టెంబర్ 14ంనిజం న్యూస్) నియోజక వర్గ కాంగ్రెస్స్ పార్టీ ఈంచార్జి హనుమండ్ల జాన్సీ రాజేందర్ రెడ్డి మరియు శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఆదేశానుసారం నియోజక వర్గ సమాన్వయ కర్త జిల్లా నాయకులు హనుమండ్ల తిరుపతి రెడ్డి గారు ఈరోజు గుర్తురు గ్రామంలో మద్దికాయాల ఓంకార్ ప్రియశిస్యులు సిపిఎంపార్టీ రాష్ట్ర నాయాకులు శ్రీ శే కామ్రేడ్ పెరుమాండ్ల జగన్నాదం సతీమణి కామ్రేడ్ పెరుమాండ్ల పిచ్చమ్మ అనారోగ్యం తో మృతిచేందడం జరిగింది వారికి సంతాపం ప్రకటించి వారి కుటుంబ సభ్యులు కుమారులు మధు బాబు తిలక్ బాబు లెనిన్ బాబు లను పరామర్శించి వారి తండ్రి జగన్నాదం సేవలను స్మరించు కుంటూ కొనియాడారు వారివెంట సంతాపం ప్రకటించిన వారు పెద్దలు మాజీ పిసిసి సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్స్ అధ్యక్షులు హమ్య నాయక్ మండలం కాంగ్రెస్స్ నాయకులు హనుమండ్ల నరేందర్ రెడ్డి తాజా మాజీ వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి వారి వెంట గ్రామ కాంగ్రెస్స్ పార్టీ అధ్యక్షులు కాసర్ల రంగయ్య మాజీ సర్పంచ్ దేవరకొండ శ్రీనివాస్ సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి గుద్దేటి సాయి మల్లు గౌడ సంఘ నాయకులు పెద్దగౌడ్ పంజాల కుమార్ అధ్యక్షులు పంజాల శంకర్ మాజీ అధ్యక్షులు పంజాల సోమన్న పంజాల అశోక్ గట్టు రామన్న టి పి సి సి రాష్ట్ర సాంస్కృతిక విభాగం సభ్యులు పంజాల బుచ్చిరాములు గౌడ్ యూత్ కాంగ్రెస్స్ గ్రామ అధ్యక్షులు పంజాల మురళి గౌడ్ పెంట నరేష్ తదితరులు పాల్గొన్నారు

# రామగుండం నగరపాలక సంస్థ అధికారులపై కమిషనర్ వేటు....




రామగుండం సెప్టెంబర్ 14, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లాబీ రామగుండం నగరపాలక సంస్థలో.. డీజిల్ మరియు పెట్రోల్ అవకతవకలతో.. పాటు,కార్మికులను వేధించిన ఆరోపణలపై హెల్త్ అసిస్టెంట్ కిరణ్ ను,బాధ్యతల నుండి తొలగిస్తూ.. కమిషనర్ శ్రీకాంత్ ఆదేశాలు జారీ చేశారు. ఆయనను ట్రేడ్ లైసెన్స్,పన్నుల వసూళ్ల సెక్షన్ కు ట్రాన్స్ఫర్ చేయగా.. ఆయన స్థానంలో జూనియర్ అసిస్టెంట్ శంకర్ కు బాధ్యతలు అప్పగించారు. గతంలో ఇదే విషయంలో.. 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా సదరు అధికారి ఆస్తులపై కూడా..విచారణ చేయాలని విజిలెన్స్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు.. సమాచారం. అయితే గత కొంతకాలం నుండి కార్పొరేషన్ లో.. పెద్ద ఎత్తున డీజిల్ పెట్రోల్ సద్వినియోగంపై కొందరు ప్రజాప్రతినిధుల, అండతో అవకతవకలు జరుగుతున్నట్లు.. పెద్దపెల్లి అదనపు కలెక్టర్ అరుణ శ్రీ, దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో జిల్లా వ్యాప్తంగా ఈ విషయంపై సీరియస్ గా ఉన్నట్లు.. తెలుసుకున్న అధికారులు,సదరు హెల్త్ అసిస్టెంట్ పై నీటు వేశారు. అంతేకాకుండా పూర్తిగా ఇక్కడ నుండి ట్రాన్స్ఫర్ చేయాలని కొందరు కార్పొరేటర్లు నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఏదేమైనా ఈ విషయంపై తగిన చర్యలు తీసుకోవడంపై సదరు నాయకులు, ప్రజలు అర్థం వ్యక్తం చేశారు. ఇలాంటి విషయాలు మరల జరగకుండా.. మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మరిపెడ మండల నూతన కార్యవర్గ ఎన్నిక





డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ సెప్టెంబర్ 14 నిజం న్యూస్ మరిపెడ మండల కేంద్రంలోని సీతారాంపురం పాఠశాలలో మరిపెడ మండల శాఖ 2024-26 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుడితి ఉపేందర్ రెడ్డి, జిల్లా సంఘ అధ్యక్షులు సంక బద్రీనారాయణ తెలిపారు. మండల శాఖ అధ్యక్షుడిగా కీసర రమేష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్, అసోసియేట్ అధ్యక్షులుగా జి.వెంకన్న,వి.వెంకటయ్య, మహిళా ఉపాధ్యక్షురాలుగా యస్. రజిత ఉపాధ్యక్షులుగా జి.వెంకన్న,జి.లెనిన్, మహిళా కార్యదర్శి గా జహెదా బేగం,కార్యదర్శులుగా పి,.యాదగిరి,యమ్.భరత్ డి.విజయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి,ఎన్నికల అధికారులుగా కె. వెంకట్ రెడ్డి,కె.సంజీవ సంఘ భాధ్యులు డి. లింగయ్య,బి.రాంమోహన్,జి.కరుణాకర్ వివిధ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# 28 నుండి జిల్లా యువజనోత్సవా క్రీడలు



ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్14 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: జిల్లా స్థాయి యువజన ఉత్సవాలుడైరెక్టర్ ఆఫ్ యూత్ సర్వీస్ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 28 తేదీనజిల్లాస్థాయియువజనోత్సవాలు, పోటీలు నిర్వహించడం జరుగుతుందని తుల రవి ఒక ప్రకటనలో తెలిపినారు . ఇతివృత్తం,నేపధ్య పోటీలు,సంస్కృతి ఫోక్ డాన్స్,ఫోక్ సాంగ్స్లో ఫోక్ డాన్స్,సోలో ఫోక్ సాంగ్స్,లైఫ్ స్కిల్,కవిత్వంకథరచన,పెయింటింగ్ ప్రకటన,యువకీర్తి,హస్తకళవస్త్రవ్యవసాయ ఉత్పత్తులుమొత్తం మరియు సైన్స్ మేళ ఉంటాయి. ఈ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు. మరియు రాష్ట్రస్థాయిలో ఎంపికైన బృందం జనవరి 12 నుంచి 16 వరకు కర్ణాటకలో జరిగే జాతీయ యువజన ఉత్సవాలలో పాల్గొంటారు అని పేర్కొన్నారు. యువతీ యువకులైన అభ్యర్థులు ములుగు జిల్లాకు చెందిన వారై ఉండాలి మరియు 15 నుండి 29 లోపు వయస్సు కలిగి ఉండాలి అన్నారు.. కళాకారులు ఆయా అంశాలకు సంబంధించిన సామాగ్రిని తెచ్చుకోవాలన్నారు. మరియు వారి జనన ధ్రువీకరణ పత్రము, ఆధార్ కార్డు జిరాక్స్, 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో ఈ నెల 17 నుండి 20,తేదీలోపు సంక్షేమ భవన్లోని డి .వై. ఎస్ .ఓ. కార్యాలయంలో దరఖాస్తు ఫారం పొంది వాటిని పూర్తి చేసి సమర్పించాలని తెలిపినారు. పూర్తి వివరాలకు 7330326241, 9849011113 నెంబర్లు సంప్రదించాలని కోరినారు.

# అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ కు కుర్చీల విరాళాలు



గార్ల, సెప్టెంబర్ 14, నిజం న్యూస్:- గార్ల మండల కేంద్రం లో ఉన్నటువంటి అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ కు కుర్చీలు వితరణ చేసిన ధాత సామాజిక సేవకులు, భూక్యా రాంకుమార్ ను పలు ప్రజాసంఘాల బాధ్యులు, శాలువా కప్పి సన్మానించినారు. అంబేద్కర్ సంఘం నాయకులు గులగట్టు బాబు, జంజాల సంపత్,కత్తుల ప్రశాంత్, గులగట్టు లెనిన్,భూక్యా నాగేశ్వర రావు, హార్జి వడ్డేపల్లి శివ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ సభలు, సమావేశాలు, కార్యక్రమాలు,ఫంక్షన్లు కోరంకు అంబేద్కర్ కమ్యూనిటీ హాలు ను ఉచితంగా వాడుకొన వచ్చని, అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ అభివృద్ధి కొరకు పాటుపడితే బడుగు బలహీన వర్గాలకు పాలు తోడ్పడుతుందని తెలిపారు. సభలు,సమావేశాలు నిర్వహణకు గులగట్టు బాబు9951148935గద్దపాటి నరసింహారావు9676831470 వారి సంప్రదించవలసినదిగా కమ్యూనిటీ హాల్ వ్యవస్థాపకులు తెలిపారు.

# మెగా ఉచిత వైద్య శిభిరం

- పేద ప్రజలకి మందుల పంపిణీ.
- నిరుపేదలకు, నిత్యవసర సరుకులు పంపిణీ.




గార్ల, సెప్టెంబర్ 14, నిజం న్యూస్:-డాక్టర్ రాజ్ కుమార్ జాధవ్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత మెగా వైద్య శిబిరంలో శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ చారిటబుల్ ట్రస్ట్, టెరాడేటా స్వచ్ఛంద సంస్థ, జనహిత సేవా ట్రస్ట్, సుశ్రుత ఫౌండేషన్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముల్కనూరు గార్ల మండలం సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం గార్ల మండలం గార్ల జడ్పీ హైస్కూల్ ఆవరణ నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో డిఎంహెచ్ఓ మురళీధర్ గారు,పిఎసియస్ ఛైర్మన్ దుర్గ ప్రసాద్, జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట్రాములు గారు పలువురు ముఖ్యులు ప్రముఖులు పాల్గొన్నారు,ఈ శిబిరంలో 650 కు పైగా రోగులు తమ తమ సమస్యలను డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ఆధ్వర్యంలో పాల్గొన్న పలు రకాల డాక్టర్స్ వైద్య నిర్ధారణ చేసి ఉచిత మందుల తీసుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయి, వారి యొక్క సమస్యల నివారణ కోసం ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకున్నారు. గత కొద్ది రోజుల వర్షాలు, వరదలకి ఇబ్బంది పడుతున్న పేద ప్రజలకి, వరద బాధితులకు 250 మందికి నిత్యవసర సరుకులు పంపిణీ కూడా చేశారు. ఈ కార్యక్రమంలో మండల జిల్లా నుండి పలువురు ప్రముఖులు ఉద్యోగస్తులు స్వచ్ఛంద సంస్థలకు చెందిన వారు వందలాదిగా పాల్గొనడం జరిగింది.

## బడా నాయకుల అండదండలతో అక్రమ రవాణా

**- దోపిడీదారులకు అండగా రాజకీయ నాయకులు**
**- దొరికిన కాడికి దోచుకో దర్జాగా అమ్ముకో**



అశ్వారావుపేట, సెప్టెంబర్ -14(నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలానికి సమీపంలో ఉన్న ఆశుపాక పంచాయతీలో ఉన్న గుంటుమడుగు గ్రామ పరిధిలో ఉన్న ప్రభుత్వ అటవీ ప్రాంతంలో ఉన్న జామాయిల్ తోటలో అక్రమార్కులు రోజుకో రకంగా వ్యాపారం కొనసాగిస్తున్నారు. రాత్రికి రాత్రి కటింగ్ మిషన్లతో చెట్లను తొలగించి ట్రాక్టర్లతో సమీపంలో ఉన్న వినాయకపురం అడితీలలో విక్రయిస్తున్నట్టు సమాచారం దీనికి కొంతమంది బడా బాబుల సపోర్ట్. ఈ విషయంపై ఫారెస్ట్ రేంజర్ ని వివరణ అడగగా కొంతమంది అక్రమార్కులు అక్రమంగా కలపను నరికి తీసుకెళ్తుండగా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు దాడి చేసి మాకు సమాచారం అందించారు. దీనిపై స్పందించి టక్టర్ని సీజ్ చేసి కేసు ఫైల్ చేశామని వివరణ ఇచ్చారు లిస్పాట్లో పట్టుకున్న నిందితులు ముగ్గురు వారి పేర్లు సోడియం రామకృష్ణ లిపరస రాము పాయం పవన్బీట్ ఆఫీసర్ స్పాట్లో వీరిని అదుపులోకి తీసుకున్నారు .ట్రాక్ స్టార్. పేరు కలిగిన ట్రాక్టర్ ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ట్రాక్టర్ యజమానిది ఆసుపక గ్రామంగా తెలియజేసిన అధికారులు

## రాజుపేట గ్రామంలో ఘనంగా మహా అన్నదానం

**- వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు కొర్ర రమేష్ నాయక్ దంపతులు**
**- 600 మందికి కొర్ర రమేష్ నాయక్ ఆధ్వర్యంలో మహా గొప్ప అన్నదానం**
**- ముఖ్య అతిథులుగా ప్రారంభించిన కూసుమంచి మండల క్యాంపు కార్యాలయం ఇన్ఛార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి**
**- మండల మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు మండల కాంగ్రెస్ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి**



( నిజం చెబుతాం న్యూస్ ) సెప్టెంబర్ 14 పాలేరు,,కూసుమంచి: మండలంలోని రాజుపేట గ్రామంలోని వినాయక విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి అతిథులుగా హాజరై ప్రారంభించారు. ముందుగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు,గణేష్ ఉత్సవ కమిటీ బాధ్యులు నాయకులకు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం గణపతి విగ్రహం వద్ద కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు కొర్ర రమేష్ నాయక్ రమాదేవి దంపతులు పీటలపై కూర్చోని ప్రత్యేక పూజలు నిర్వహించి పూజల్లో పాల్గొన్నారు అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిచారు అదేవిధంగా మాట్లాడారు. మండలంలో గాని రాజుపేట గ్రామంలో గాని ప్రజలందరిని వినాయకుడు చల్లగా చూడాలని, పాడి పంటలు సమృద్ధిగా పండే విధంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొర్ర రమేష్ నాయక్ తెలియజేస్తూ మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి తెలిపారు ఈ సందర్భంగా. కూసుమంచి మండల క్యాంపు కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మండల మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు మండల కాంగ్రెస్ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి అరవింద్ నాయక్ బానోత్ కిషోర్ నాయక్ హరినాథ్ నాయక్ గరేన్నె నాగేశ్వరరావు సతీష్ మండల నాయకులు గ్రామ నాయకులు కాంగ్రెస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కొంగాల చెరువును సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాచలం సెప్టెంబర్ 14 (నిజం చెబుతాం న్యూస్ )(ప్రతినిధి. సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:వాజేడు మండలం కొంగల గ్రామంలో కొంగల చెరువును సందర్శించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.అక్కడ ప్రజలు చెరువు కట్ట పైన రోడ్డు నాణ్యతగా లేదని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి తెలుపగా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి నాణ్యతగా వేయాలని మరమ్మత్తులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రసాద్ బాబు, బోదబొయిన కృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రాంత్, మాజీ సర్పంచ్, మండల సేవాదళ్ అధ్యక్షులు రాంబాబు, సేవాదళ్ ఉపాధ్యక్షులు లక్ష్మణ్, సేవాదళ్ ప్రధాన కార్యదర్శి రాంబాబు, సేవాదళ్ అధికార ప్రతినిధి కోర్స సుమన్ , సేవాదళ్ ప్రతినిధి తాటి సమ్మయ్య, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఖజవాలి, వాజేడు మండల మాజీ సర్పంచ్ ఆదినారాయణ, గొడ్డె శరత్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ ని తనిఖీ చేసిన సొసైటీ ఛైర్మన్ లక్కినేని సురేందర్



టేకులపల్లి సెప్టెంబర్ 14 (నిజం చెబుతాం న్యూస్): శనివారం పిఎసిఎస్ ఎరువుల దుకాణాన్ని సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ దర్శించి ఎరువుల గోధాము మందు కట్టల స్టాకును పరిశీలించడం జరిగింది, అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి పంట పొలాలకు, కావలసిన మందు కట్టలను పిఎసిఎస్ దుకాణంలో కొనుగోలు చేసుకోవాలని తెలిపారు, వరి, మిర్చి పంటలకు కావలసిన అన్నిఎరువులు,పురుగుమందులు దుకాణంలో స్టాక్ ఉన్నాయని వారు తెలియజేశారు ప్రతి ఒక్క రైతు ఎరువులు,పురుగుమందులు ఉపయోగించుకోవాలని వారు తెలియజేశారు . ఈకార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ బాలాజీ నాయక్, ప్రేమ్ చారి, మోతిలాల్,హుస్సేన్, వెంకటేశ్వర్లు, ప్రతాప్ కుమార్, గురుమూర్తి, ఈరలాల్, రైతులు బాలాజీ, తేజావత్ రాజేష్, రమేష్, రాజు, ఈసం స్వామి, ఈసం రమేష్, మూతి రమేష్, రవి, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పుని స్వాగతిస్తూ టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర విజయోత్సవ సభ



(నిజం న్యూస్) అనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 14 వనపర్తి జిల్లా జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ ఆవరణలో టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర విజయోత్సవ సభ కరపత్రాలు విడుదల.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు సిరిసనోళ్ల బాలరాజు మాదిగ, రాష్ట్ర అధికార ప్రతినిధి మెంటే పల్లి రాములు మాదిగ హాజరై మాట్లాడుతు మూడు దశాబ్దాల సుదీర్ఘ సామాజిక ఉద్యమానికి అలుపెరుగని పోరాటానికి సామాజిక న్యాయం ఉంది అని సామాజిక న్యాయం అమలు కావాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పును స్వాగతిస్తూ ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభ.తేది 21/09/2024, సమయం11:30 నిమిషాలకు సూర్యచంద్ర కన్వెన్షన్ హాల్ మరికల్ మండల కేంద్రంలో, నారాయణపేట జిల్లా. నిర్వహించడం జరుగుతుంది.సభకు ముఖ్య అతిథులుగా టిఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ గారు విచ్చేస్తున్నారు.ఈ సభ టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సిరిసనోల్ల బాల్ రాజు మాదిగ ఆధ్వర్యంలోజరుగుతుంది. కావున వనపర్తి జిల్లా కేంద్రం నుండి అధిక సంఖ్యలో మాదిగ ఉపకులాల ప్రజలు తరలి రావాలని ఈ యొక్క సభను విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పానుగంటి నాగన్న మాదిగ, మీసాల రాము మాదిగ, మంద విజయ్ మాదిగ, గోర్ల జాను మాదిగ, శీను మాదిగ, మీసాల సహదేవ్ మాదిగ, మోహన్,శివ,చంద్రశేఖర్,కృష్ణ , లితదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్



కల్వకుర్తి తలకొండపల్లి సెప్టెంబర్ 14 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ): తలకొండపల్లి మండలం పరిధిలోని జూలపల్లి గ్రామానికి చెందిన మంద జంగయ్య అనారోగ్యంతో నిన్న సాయంత్రం మృతి చెందాడు. గ్రామ బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు గౌతరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3,000(మూడువేల రూపాయలు)ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అలివేలమ్మ విజయ్ కుమార్ రెడ్డి భాషమోని తిరుపతి, గోపాల్, గోవర్ధన్, నాగయ్య, జగదీష్ గౌడ్ మధు జంగయ్య, సంజీవ, శివ, దోసవాడ శ్రీనివాస్, మంద వీరయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాటం చరిత్రలో మహోజ్వల ఘట్టం: సిపిఐ



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 14 జిల్లా కార్యదర్శి విజయరాములుతెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చరిత్రలో మహోజ్వల ఘట్టమని సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయరాములు ఉద్ఘాటించారు. వనపర్తి జిల్లాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పానగల్ మండలం కేతేపల్లిలో ప్రారంభించారు. కేతేపల్లి, తెల్లరాల్లపల్లిలో బస్టాండ్లలో అరుణ పతాకాలను ఆవిష్కరించి, నాటి పోరాటయోధులు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దుం మహీనుద్దీన్, దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ, సోయబుల్లా ఖాన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయరాములు, భారత జాతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు పి.కళావతమ్మ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె శ్రీరామ్, మోష, రమేష్, గోపాలకృష్ణ మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుల స్ఫూర్తిని ప్రజల్లో కలిగించేందుకు సెప్టెంబర్ 17వ తేదీ వరకు జిల్లాలోతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జరుపుతున్నామన్నారు.భూమి, భుక్తి, బట్టి చాకిరీ నుంచి ముక్తి కోసం సిపిఐ నాయకత్వంలో సాయుధ సమరం సాగిందన్నారు.నిజాం మద్దతుతో గ్రామాలలో ప్రజలను పీడిస్తున్న భూస్వాములు దొరలు జాగీరుదారులు, దేశముఖ్లను కమ్యూనిస్టులు గ్రామాల నుంచి తరిమికొట్టారన్నారు.3000 గ్రామాలను విముక్తం చేసి,10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారన్నారు. ఈ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టు యోధులు అమరులయ్యారన్నారు. నిజాముకు వ్యతిరేకంగా పేదలు రైతులు సాగించిన పోరాటాన్ని బిజెపి హిందూ ముస్లిం పోరాటంగా వక్రీకరించే కుట్ర చేస్తుందని విమర్శించారు.నిజాం పాలనకు వ్యతిరేకంగా మగ్దుం మైనుద్దీన్, షేక్ బందగి, సోయబుల్లా ఖాన్ వంటి ముస్లిం నేతలుపోరాడారని గుర్తు చేశారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ వల్ల తెలంగాణ భారత్లో విలీనమైందని బిజెపి చరిత్రను వక్రీకరిస్తోందన్నారు.కాకం బాలస్వామి, దంగు కుర్మయ్య, పెంటయ్య, శివకుమార్, కాకం చిన్న నారాయణ, కాశన్న, లక్ష్మీనారాయణ,కుర్వ హనుమంతు,చిన్న కుర్మయ్య, సంతోష్,రామాంజనేయులు, సహదేవ్,ఎర్రగుంట రాముడు, పరశురాముడు, హుస్సేన్ పాల్గొన్నారు.

## టెక్నికల్ డెలిగేట్‌గా ఎంపిక బాబులాల్ ను అభినందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కల్వకుర్తి పట్టణం సెప్టెంబర్ 14 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):- కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాబులాల్ ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అభినందించారు.తెలంగాణ త్వైక్వాండో క్రీడాకారుడు జె. బాబులాల్‌కు అరుదైన గౌరవం లభించింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) సౌత్ జోన్ క్రీడా పోటీలకు తెలంగాణ నుంచి బాబులాల్‌ను టెక్నికల్ డెలిగేట్‌గా ఎంపిక చేసింది. ఈ నెల 20 నుంచి 23 వరకు నాలుగు రోజుల పాటు మహారాష్ట్రలో జరిగే సౌత్ జోన్ 2 తైక్వాండో పోటీలకు బాబులాల్ సాంకేతిక ప్రతినిధిగా వ్యవహరించనున్నారు. సీబీఎస్ఈ స్పోర్ట్స్ హెడ్ మంజిత్ సింగ్ ఈ మేరకు ఓ లేఖలో సమాచారం అందించారు. సీబీఎస్ఈ క్రీడా పోటీలకు టెక్నికల్ డెలిగేట్‌గా ఎంపికైన బాబులాల్ ను ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి అభినందించారు. ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా తైక్వాండో అధ్యక్షులుగా, సతీష్ గౌడ్ స్టేట్ ప్రెసిడెంట్, ప్రవీణ్ కుమార్ స్టేట్ సెక్రటరీ గా ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాయితి వెంకట రంగారెడ్డి, వెంకటరెడ్డి , గోలి సురేందర్ రెడ్డి, పల్లె వినయ్,తుల్జా రెడ్డి, ఆశప్ప, శేఖర్ యాదవ్,విజయ్ కుమార్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం ఉత్సవాల్లో డీజే సౌండ్ ప్లే చేయటం నిషేధించడమైనది

**- డీజే ప్లే వైబ్రేషన్ వల్ల వాతావరణ పొల్యూషన్ ఏర్పడుతుంది**
**జూలూరుపాడు ఎస్సై రాణా ప్రతాప్**



సెప్టెంబర్ 13 (నిజం చెపుతాం న్యూస్): వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడుఈ నెల 15,16,17 తేదీల్లో జరిగే గణేష్ నిమజ్జనం సంద్భంగా జూలూరుపాడు మండల పరిసర గ్రామాలలో గణేశుని మండపాల వద్ద ఎవరూ డిజె సౌండ్ వాడకూడదు ఎవరైనా డిజె పెట్టినట్టు సమాచారం మాకు వచ్చినట్లు ఉంటే వెంటనే డీజే ని సీజ్ చేసి,గౌరవ హైకోర్టు ఆదేశానుపరంగా కేసు నమోదు చేయడం జరుగుతుంది నాగపూర్ లో డీజే సౌండ్ గోడలకు దగ్గరగా ప్లే చేయటం వల్ల గోడ కూలి అక్కడ ఉన్న చాలామందికి గాయాలయ్యాయి ఒక్కసారిగా డిజె సౌండ్ బాంబుల పేలి పెద్ద సౌండ్ వచ్చి గోడ కూలడం జరిగింది అదే కాకుండా డీజే సౌండ్ వల్ల వాతావరణ కాలుష్యం ఏర్పడుతుంది అందుకే జూలూరుపాడు మండల ప్రజలు అందరు పోలీస్ వారికి సహకరించగలరుగణేష్ నిమజ్జనం భక్తిశ్రద్ధలతో మంచి వాతావరణంలో చేసుకోవాలని నా విజ్ఞప్తి ఎవరైనా మద్యం సేవించి న్యూసెన్స్ చేసి,గొడవలు జరిగేలా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుంది జూలూరుపాడు ఎస్సై రాణా ప్రతాప్ గణేష్ ఉత్సవ కమిటీలకు తెలియజేయడం జరిగింది.

## అక్రమంగా అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలి



టేకులపల్లి 14 సెప్టెంబర్ (నిజం చెబుతాం న్యూస్): కరకగూడెం బూటకపు ఎన్కౌంటర్ విషయమై నిజ నిర్ధారణకు వెళ్తున్న పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ లక్ష్మణ్,రాష్ట్ర కార్యదర్శి నారాయణ రావు,సహాయ కార్యదర్శి కుమారస్వామి తదితరులను మణుగూరు సమీపంలో పోలీసులు నిర్బంధించడాన్ని ఖండించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు.నిజనిర్ధారణకు వెళ్లుతున్న వారిని ఆపడం అంటే వాస్తవాలు బయటకు రాకుండా చేయడమే.నిజమైన ఎన్కౌంటర్ అయితే నిజ నిర్ధారణ బృందాన్ని జరిగిన ప్రాంతానికి అనుమతించాలని కరకగూడెం ఎన్కౌంటర్ పోలీసు లు పక్కాపథకం ప్రకారం కాల్చి చంప డం వల్ల నిజనిర్ధారణ బృందాన్ని పత్రికల వారిని అనుమతించకుండా బయట ప్రపంచానికి వాస్తవాలు తెలియకుండా చేయుటకు నిజ నిర్ధారణ బంధాన్ని అశ్వాపురం పోలీ సు స్టేషన్లో నిర్బంధించారని నిజనిర్ధా రణ బృందాన్ని విడుదలచేసి ఎన్కౌంటర్ జరిగిన ప్రదేశాన్ని సందర్శించి వాస్తవాలను తెలుసు కొనుటకు అనుమతించాలి. అడ్డుకోవడం అంటే తమ నేరాన్ని అంగీకరించడమేఅని అన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం చేసిన కానిస్టేబుల్ ను సస్పెండ్ చేసిన వనపర్తి జిల్లా ఎస్పీ గిరిధర్



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 14 వనపర్తి జిల్లా పెబ్బేరు మండల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఎస్. రాజేంద్రప్రసాద్ పిసి నెంబర్ 2456 పై సస్పెన్షన్ వేటు పడింది. విధుల్లో అలసత్వం వహించినందుకు సస్పెండ్ చేస్తున్నట్లు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.రాజేంద్రప్రసాద్ పెబ్బేర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తుండగా, యస్.పి. గారి ఉత్తర్వుల మేరకు వనపర్తి పట్టణం నందు ట్రాఫిక్ విధుల గురించి వెళ్లాలని పెబ్బేరు ఎస్సై రాజేంద్రప్రసాద్ కు తెలిపారు.అతను ట్రాఫిక్ డ్యూటీ కి వెళ్ళను అని ఎస్సై దగ్గర గొడవ పెట్టుకొని, యస్. ఐ. వ్యక్తిగత లాప్ టాప్ పగలకొట్టడం జరిగింది. ఇట్టి విషయమును ఎస్సై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశారు. కొత్తకోట సీఐ ఈ వ్యవహారంపై విచారణ జరిపి,జిల్లా ఎస్పీ కి నివేదిక పంపనైనది. కొత్తకోట సీఐ నివేదిక పై జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్, కానిస్టేబుల్ ను సస్పెండ్ చేయడం జరిగినది. విధులపట్ల ఎవరైనా అలసత్వం ప్రవర్తిస్తే డిపార్ట్మెంట్ పరంగా చర్యలు తీసుకొన బడతాయని హెచ్చరించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన డోకూరి ప్రభాకర్ రెడ్డి



కల్వకుర్తి తలకొండపల్లి సెప్టెంబర్ 14 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ): కల్వకుర్తి నియోజకవర్గం లోని తలకొండపల్లి మండలం పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన సింగరాజు నరసింహ(సాకలి) అనారోగ్యంతో నిన్న మూడు గంటలకు మృతి చెందడం జరిగింది. గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3,000(మూడువేల రూపాయలు) ఆర్థిక సహాయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అజీజ్ మాజీ సింగల్ విండో డైరెక్టర్ తిరుమణి కృష్ణయ్య గౌడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అబ్బాస్, కాంగ్రెస్ నాయకులు ఎండి యూసుఫ్ , వద్దే రాజు,ఎండి ఇస్మాయిల్ కే శ్రీశైలం,కే. జంగయ్య యాదగిరి, లకుమల అజయ్, లకుమల్ల మల్లేష్ , ఆప్తాబ్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం వద్ద గోదావరి నదిలో గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ చర్యలు

**- గోదావరి నది కరకట్ట వద్ద గణేష్ నిమజ్జోత్సవం జరిగే ప్రదేశాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజా ఐపిఎస్**





భద్రాచలం సెప్టెంబర్ 14 (నిజం చెబుతాం న్యూస్ )(ప్రతినిధి. సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గణేశ్ నవరాత్రులు ముగించుకొని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి సౌకర్యాలు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తెలియజేసారు. శనివారం నిమజ్జనం జరిగే ప్రదేశాలను జిల్లా ఎస్పీ సందర్శించారు. నిమజ్జన సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారి సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు.పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు,ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లాలోని అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలు మరియు నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయనున్నామనితెలిపారు.నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు,బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు.ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసు వారి సూచనలను పాటించాలని కోరారు.చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో,శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.జిల్లాలో మొత్తం 1537 విగ్రహాలతో పాటు,రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి కూడా ఎక్కువ మొత్తంలో భద్రాచలానికి నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఇలాంటి సౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాదామైనదని తెలియజేసారు.